పదిలోనూ అమ్మాయిలదే పైచేయి

-గతేడాదితో పోలిస్తే మెరుగైన ఉత్తీర్ణత

హైదరాబాద్,ఏప్రిల్ 30,ప్రభాతవార్త: పదోతరగతి వార్షిక ఫలితాల్లో మరోసారి బాలికలు సత్తాచాటారు. గతేడాది మాదిరిగానే మెరుగైన ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేసుకుని విజయదుందుభి మోగించారు. పలు ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సైతం ప్రైవేట్ పిల్లలతో పోటీపడి అత్యధిక మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. 2024-25 విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని ఈ ఏడాది మార్చి 21 నుంచి ఏప్రిల్ 3 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి వార్షిక పరీక్షలను నిర్వహించారు. ఈ మేరకు హైదరాబాద్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల నుంచి మొత్తం 73,911 మంది పరీక్షకు హాజరయ్యారు. అలాగే రంగారెడ్డి జిల్లాలో 51,671 మంది, మేడ్చల్లో 47,235 మంది పరీక్ష రాశారు. అయితే బుధవారం విడుదల చేసిన ఫలితాల్లో ఇంటర్మీడియట్ మాదిరిగా బాలుర కంటే బాలికలే అధికశాతం ఉత్తీర్ణత సాధించడం ఆసక్తికరంగా మారింది. హైదరాబాద్ జిల్లాలో పరీక్ష రాసిన మొత్తం విద్యార్థుల్లో బాలురు 85.55 శాతం పాస్‌కాగా.. బాలికలు 91.37 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే రంగారెడ్డి జిల్లాలో బాలురు 86.18 శాతం, బాలికలు 89.65 శాతం మంది పాసయ్యారు. కాగా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో బాలురు 89.06 శాతం, అమ్మాయిలు 92.59 శాతం ఉత్తీర్ణత సాధించారు.

జిల్లాల వారీగా పాస్ పర్సంటేజీ ఇలా..

హైదరాబాద్ జిల్లాలో మొత్తం 73,911 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా.. 65,436 మంది (88.53 శాతం) ఉత్తీర్ణత సాధించారు. అలాగే రంగారెడ్డి జిల్లాలో మొత్తం 51,671 మంది విద్యార్థులు పరీక్ష రాస్తే.. 45,386 మంది (87.84 శాతం) పాసయ్యారు. కాగా, మేడ్చల్ జిల్లాలో 47,235 మంది పరీక్షకు హాజరుకాగా... 42,870 మంది (90.76 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఇదిలా ఉండగా, మొత్తం జిల్లాల వారీగా పరిశీలిస్తే అబ్బాయిల కంటే అమ్మాయిలే అధికశాతం ఉత్తీర్ణత సాధించడం గమనార్హం.

సమాజంలో రుగ్మతలు పోవాలనే బసవేశ్వరుడు పోరాటం : మంత్రి పొన్నం ప్రభాకర్



బసవేశ్వరుడి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

ముషీరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: సమాజంలో ఋగ్మతలు పోవాలని, వివక్షపై పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ బసవేశ్వరుడని మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. బుధవారం మహాత్మ బసవేశ్వర 892వ జయంతి వేడుకలు వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం, వీరశైవ సమాజం సికింద్రాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్ పైనున్న బసవేశ్వర విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జహీరాబాద్ ఎంపీ సురేష్‌షెట్కర్, ఎమ్మెల్సీ కవిత, మాజీ ఎంపీ బీబీ పాటిల్‌లతో మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై, బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సమాజం బాగుంటేనే ప్రజలందరూ బాగుంటారనే భావజాలం కలిగిన మహనీయుడు బసవేశ్వరుడని కొనియాడారు. సమాజం మీద అవగాహన కల్పించిన జగత్‌గురువు బసవేశ్వరుడు చూపిన మార్గంలో నడుస్తూ, అందరూ బాగుండాలని కోరుకుంటూ, వారు ఇచ్చిన శాంతి సందేశాన్ని పాటించినట్లయితే ఎక్కడా ఉద్రిక్త వాతావరణం ఉండదని అన్నారు. బసవేశ్వరుని చరిత్ర ఈతరం వారికి తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ఎనిమిది వందల ఏళ్ల క్రితమే కుల వివక్ష, వర్గ విభేధాలు వంటి ఋగ్మతలను సమాజం నుండి తొలగించేందుకు కృషి చేసిన గొప్ప వ్యక్తి బసవేశ్వరుడని కొనియాడారు. లింగాయత్ సామాజిక వర్గం ప్రజలు తెలంగాణ ఉద్యమంలో ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారని గుర్తు చేశారు. బసవేశ్వరుని విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటుచేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని స్పష్టం చేశారు. మహనీయుని జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించటం ఆనందంగా ఉందని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలలో రాష్ట్ర బీసీ కమీషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, తెలంగాణ వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ వైస్ ఛైర్మన్ మాడపు వీరమల్లేష్, బీసీ సంక్షేమ శాఖ అధికారులు ఎం.చంద్రశేఖర్, ఉప సంచాల కులు జి.ఆశన్న, లింగాయత్ ప్రతినిధులు కోట గుండప్ప, వీరశైవ లింగాయత్ కులస్తులు పాల్గొన్నారు.

15న మత్స్యకారుల మహాధర్నా

-రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య పూర్వ చైర్మన్ రవీందర్

చిక్కడపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల నుండి ఉచిత చేప పిల్లల పేరుతో భారీగా అవినీతి జరుగుతుందని, ఉచిత చేప పిల్లల కోసం కేటాయించే బడ్జెట్లో 20 కూడా మత్స్యకారుల సహకార సంఘాలకు అందడం లేదని, ఈ ఏడాది మత్స్యకారుల కోసం కేటాయించే బడ్జెట్ 100 ఉపయోగపడే విధంగా ఉచిత చేప పిల్లల కోసం కేటాయించే నగదును మత్స్య సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలని పిట్టల రవీందర్ మాజీ రాష్ట్ర చైర్మన్ తెలంగాణ మత్స్య సహకార సంఘాల సమాఖ్య గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మత్స్యకార సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పిట్టల రవీందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రంలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ నుండి ఒక్క పైసా ఉచిత చేప పిల్లలకు కేటాయించలేదని కేటాయించిన డబ్బులు కూడా బ్రోకర్లకు అవినీతి అధికారుల కమిషన్లకు ఉపయోగపడే విధంగా మత్స్య సహకార సంఘాలకు ఉచిత చేప పిల్లల పేరుతో టెండర్ల ద్వారా 80 దళారీలు అవినీతి అధికారులు దోచుకునే విధంగా ప్రభుత్వం అమలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ ఏడాది కాంగ్రెస్ గవర్నమెంట్ తెలంగాణ రాష్ట్రంలో మత్స్య సొసైటీ జలవనరులకు సరిపడేంత ఉచిత చేప పిల్లల కోసం సొసైటీ ఖాతా లో నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు, పెండింగ్ లో ఉన్న ఇన్సూరెన్స్, ఎక్స్‌గ్రేషియోలను వెంటనే అందించాలని, మత్స్యకారుల సమస్యలపై మే 15న హైదరాబాద్ ఇంద్ర పార్క్ లో జరిగే మత్స్యకారుల మహా ధర్నా లో భారీగా మత్స్యకారులు పాల్గొని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే విధంగా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ధర్నాకు తన సంపూర్ణ మద్దతు తెలియజేశారు,ఈ సమావేశానికి సమన్వయకర్తగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నరసింహ వ్యవహరించగా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షులు మెట్టు ధనరాజ్, జాతీయ మత్యకారుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మెట్టు విజయ్ కుమార్, గంగపుత్ర సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు గరిగే శ్రీహరి, మెట్టు వెంకటేశం, గిలీరీలీరీళీ హైదరాబాద్ నగర నాయకులు గాండ్ల అమరావతి, పంపరి మంజుల, బొంది నర్సింగరావు కాడబోయిన నర్సింగ్, సొల్ల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో భారీగా ఇన్‌స్పెక్టర్ల బదిలీ

హైదరాబాద్,ఏప్రిల్30, ప్రభాతవార్తః నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో బుధవారం భారీగా ఇన్‌స్పెక్టర్ల బదిలీలు జరిగాయి. 147మందిని మార్పులు చేస్తూ 42 స్టేషన్లలలో కొత్తవారిని నియమించారు. పునర్వ్యవస్థీకరణలో భాగంగా చేపట్టిన్నట్లు తెలుస్తోంది. ట్రాఫిక్ విభాగంలోనూ పలువురిపై సైతం చర్యలు చేపట్టారు. శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా నేరాలు, అక్రమాలకు తావులేకుండా సరైన ప్రణాళికతో రూపొందించారు. ఫిర్యాదుదారులతో ఆరోపణలు, విమర్శలకు సైతం పరిగణించారని అర్థమవుతుంది. ముఖ్యమైన ఆయా పోలీస్‌స్టేషన్లకు సమర్థులైన వారిని ఎంపిక చేశారు. అవినీతిరహిత సేవలు కొనసాగించేందుకు బదిలీల విడుదలకు ముందే సీపీ సీవీ.ఆనంద్ నూతన ఇన్‌స్పెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ ఏర్పాటు చేశారు. విధుల్లో నిర్వర్తించాల్సిన పలు సూచనలు చేశారు.

నేరాలను కట్టడి చేయడంలో సిసి కెమేరాలు ఎంతో కీలకం : డిసిపి

కంటోన్మెంట్,ఏప్రిల్ 30 ప్రభాతవార్త: నేరాల అదుపు, శాంతి భద్రత పరిరక్షణలో సీసీ కెమరాలు ఎంతో అవసరమని ఉత్తర మండలం డిసిపి సాధన రష్మిపెరుమాల్ తెలిపారు. బుధవారం బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో 120 అత్యాధునీక ఎసీసీ కెమరాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల ఎసమావేశంలో ఆమె మాట్లాడుతూ నేరాలను నివారించడంలో, నేరస్థులను పట్టుకోవడంలో సీసీ కెమరాలు ఎంతో కీలకమన్నారు. సీ.ఎస్.ఆర్.నిధుల నుంచి జెమిని ఎడిబుల్స్ అండ్ ఫ్యాడ్స్ ఇండియా లిమిటెడ్ సహకారంతో రూ.32 లక్షల విలువ చేసే సీసీ కెమరాలను ప్రారంభించడంతో పాటు కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఆమె ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ గోపాల కృష్ణ మూర్తి, బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ లక్ష్మి నారాయణ రెడ్డి, డిఐ సర్ధార్ నాయక్, ఎస్ఐ.లు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ బద్ధంగా రైతులకు హక్కులు కల్పించాలి

ధర్నాలో నినాదాలు చేస్తున్న రైతు సంఘం నేతలు

ధర్నాచౌక్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: రాజ్యాంగ బద్ధంగా రైతులకు హక్కులు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు మ్యాతరి భీమయ్య, ప్రధాన కార్యదర్శి ఆర్. ఆర్.అల్వార్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేసించి వారు మాట్లాడుతూ ప్రతి రాజకీయ నాయకుడు రైతులను పొగడటం తప్ప రైతుల సంక్షేమం పట్టించుకునే నాయకులే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను మోసం చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అసైన్స్‌మెంట్ చట్టం ఆర్ఓఆర్ చట్టం సీలింగ్ యాక్ట్ ఆర్‌టిఏ యాక్ట్ చట్టాలని ధిక్కరించిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమ పెట్టుకునేందుకు ఎకరా భూమి కుదువ పెట్టుకుని 40లక్షల ఋణం ఇవ్వాలని, ఎకరాకు పంట ఋణం లక్ష రూపాయలు ఇవ్వా లని విజ్ఞప్తి చేశారు. రైతుకు చట్టబద్ధంగా ఇన్సూరెన్స్ కల్పించాలని, ఒట్టి పోయిన పాడి ఆవులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జడ్చర్ల మండల అధ్యక్షులు శంకరయ్య, సంఘం కార్యదర్శి మున్నయ్య, వివిధ జిల్లాల నుండి తరలి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా భూభారతి : జిల్లా కలెక్టర్

శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ కార్యాలయంలో భూ భారతిపై రెవెన్యూ శాఖ సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే గాంధీ తదితరులు

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డిజిల్లా కలెక్టర్ నర్సింహారెడ్డి అన్నారు.శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్‌కార్యాలయంలో భూ భారతిపై రెవెన్యూ శాఖ ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ పి.నర్సింహారెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీలతో పాటు శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి జగదీశ్వర్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, ఈ చట్టంతో సమస్యలను డివిజన్, మండలస్థాయిలలోనే పరిష్కరించుకోవచ్చని వారు అన్నారు. నేటి నుంచి తహశిల్దార్లు మండలంలోని ప్రతి డివిజన్లలో భూ భారతి సదస్సులు నిర్వహించి రైతులకు భూ సమస్యలపై అవగాహన కల్పించి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తామని, పెండింగ్‌లో ఉన్న సాదాబైనామాలు సైతం భూ భారతిలో పరిష్కారం చేసుకోవచ్చని అన్నారు. అదే విధంగా ప్రజలందరూ భూ భారతి చట్టంపై అవగాహన పెంచుకుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజక వర్గం కో ఆర్డినేటర్ రఘు నందన్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు అలీ, జహంగీర్, నాయకులు కట్ల శేఖర్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు సునీత ప్రభాకర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సౌందర్య రాజన్, నాయకులు జవీద్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ వార్త

దోపిడీ దొంగలు..రికవరీల్లో పోలీసులు..!

- అప్రమత్తంగా లేకపోవడంతోనే వరుస ఘటనలు
-సిసి కెమేరాలున్న భయపడని కేటుగాళ్లు
- ఇటీవలే కాచిగూడలో భారీ చోరీ

హైదరాబాద్, ఏప్రిల్30, ప్రభాతవార్తః దోపిడీదొంగలు సొత్తులు ఎత్తుకెళ్లాగా...పోలీసులు ఎంటరై కేసులు నమోదు..ఆపై దర్యాప్తులు.. విచారణలు ఆపై హమ్మయ్యా...సాధించామన్నట్లు నిందితుడు దొరికాడు..సొత్తు రికవరీ చేశామని పోలీసులు గర్వంగా చెబుతూ ప్రకటిస్తుంటారు. ఇవేనా పోలీసుల విధులు అని ఆశ్చర్యపోవడం ప్రజల వంతైంది. నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అండగా నిలబడి భరోసా కల్పించి రక్షించాల్సిన పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అక్రమార్జనే ధ్యేయంగా పనులు చేస్తున్నారు. ఇటీవల జరిగిన ఓ కేసులో నిందితులను తప్పించేందుకు ఓ ఎస్సై రూ.2లక్షల లంచం అడిగి ఆపై మరో కొంత అడగడంతో ఏసీబీకి చిక్కాడు. ఇలా ఎన్నో ఘటనలు నగరంలో ఉన్న... బహిరంగంగా కొన్నే మాత్రమే వెలుగు చూస్తున్నాయి.

మీతిమీరుతున్న కేటుగాళ్లు...

హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో దొంగలు రెచ్చిపోతున్నారు. కిలోల కొద్ది బంగారం, రూ.కోట్లలో దోచేస్తున్నారు. అంతే కాకుండా మాస్క్‌లు ధరించి బైక్‌లపై దూసుకవెళ్తూ మహిళల మెడలో నుంచి చైన్‌లు లాగేస్తున్నారు. ఒకట్రేండా ఎక్కడో ఒక చోట నిత్యం సగటున పదిపదిహేను ఘటనలు జరుగుతూన్నే ఉన్నాయి. తాళం వేసిన నివాసాలు, జనసంచారం లేని ఒంటరి మహిళలు, సెక్యూరిటీగార్డులు లేని కార్యాలయాలు, ఇటీవల కాచిగూడలో భారీ స్థాయిలో చోరీ చోటుచేసుకుంది. అయితే పనోళ్లే దొంగతనానికి పాల్పడ్డారని పోలీసులు నిర్ధారించారు. తాజాగా ఓ మహిళ ఎంపీ నివాసంలో ఘటన వెలుగుచూడడంతో కంగుతిన్నారు. చుట్టుముట్టు సెక్యూరిటీగార్డులు ఉన్నా.. ఇక గత నెల షేక్‌పేటలో 35తులాల బంగారం, రూ.లక్షల నగదు ఎత్తుకెళ్లారు. అదేవిధంగా ఓల్డ్ బోయిన పల్లిలో ఇదే స్థాయిలో జరిగింది. ఇలా అనేక ఘటనలతో ప్రజలు ఉలిక్కిపడుతున్నారు. ఎక్కడికి వెళ్లాలన్నా..ధ్యాసంతా ఇంటిపైనే ఉంటుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక వేళ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న ధ్వంసం చేస్తున్నారని చెబుతున్నారు. అంతేకాకుండా బయట ఉన్న బైక్‌లు, కార్లు సైతం దొంగతనానికి గురై అవుతున్నాయి. ఇంటి బయట ఏమైన వస్తువులు మరిచిపోయిన ఆశలు వదులుకోవాల్సిన దుస్థితితో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

సీసీ కెమెరాలున్న పనిచేయనివే...

మూడు పోలీస్ కమిషనరేట్ల పరిధిలో సుమారు మూడు లక్షలకు పైగానే సీసీ కెమెరాలు ఉన్నాయి. కానీ సగానికి పైగ పని చేయనివే ఉన్నాయని తెలుస్తోంది. ఇవి లేని చోట అధికంగా దొంగతనాలు, బైక్‌లు, కార్లు చోరీ అవుతున్నాయి. కొన్ని చోట్ల ఉన్నా... ఏమాత్రం భయపడకుండా ధైర్యంగా పనికానిస్తున్నారు. మాస్క్‌లు పెట్టుకోవడం, కెమెరాల కేబుళ్లు తెంచేయడం, ధ్వంస చేయడం వంటివి చేస్తున్నారు. రహస్యంగా కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. అయితే కొన్ని ముఖ్య ప్రాంతాల్లో అదనంగా వేలల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేయాల్సి ఉన్నా నిధుల కొరతతో ముందుకు సాగడం లేదు. సీసీ కెమెరాలు లేని ప్రాంతాలన్నే టార్గెట్ చేస్తున్నారు. దోపిడికి రెండు రోజుల ముందే రెక్కి నిర్వహించి పక్కా ప్రణాళికలతో తెగబడుతున్నారు. అదేవిధంగా కొన్ని ప్రధాన మార్గాల్లో మాత్రం కెమెరాలే పని చేయడం లేదు. దొంగలు దొరకాలంటే ముఖ్యమైన క్రాస్‌రోడ్లు, ప్రధానమార్గాల్లో కచ్చితంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఎక్కడ దొంగతనాలు జరిగిన ఏదో ఒక చోట రోడ్డుపై వెళ్తారు. కాబట్టి పోలీసులు సులువుగా గుర్తించే ఆస్కారం ఉంటుంది. అంతేకాకుండా వాణిజ్య ప్రాంతాలు, ప్రముఖులు నివసించే ప్రాంతాల్లో కూడా కెమెరాలు పనిచేసేవిధంగా పర్యవేక్షించాలి. నివాస సముదాయాల నుంచి ముఖ్య దారుల కలిపే చోట విధిగా నాణ్యతమైన కెమెరాలు అమర్చాలని నిపుణులు సూచిస్తున్నారు.

రికవరీ 'జాగ్రత్తలేనా'..!

ఒక దొంగతనం జరిగదంటే గుణపాఠం నేర్వాలి. పునరావృత్తం కాకుండా అన్ని విధాల చర్యలు తీసుకోవాలి. పులిని బోనులో బంధించేవిధంగా దొంగల ప్రణాళికలు బెడిసికొట్టేలా నూతన ఒరవడి సిద్ధం చేయాలి. కానీ అలాంటి ఘటనలే వేర్వేరు ప్రాంతాల్లో జరుగుతున్నాయి. నగర పోలీసులు ముందస్తు జాగ్రత్తలు సరిగ్గా చేపట్టడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కేవలం కేసుల నమోదు, దర్యాప్తు, రికవరిపై ఫోకస్‌లు పెట్టడంతో ఇందుకు భిన్నంగా దొంగలు దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఆయా చోట్ల సీసీ కెమెరాలు లేకపోవడమే ప్రధాన కారణమని తెలుస్తోంది. నిందితుల విచారణలు అంతంత మాత్రంగానే ఉండడంతో ఆలోచనల తీరు, వ్యవహరించే విధా నం తెలుసుకోలేని పరిస్థితి ఉంటుంది. కొందరు పోలీసుల నిర్లక్ష్యం, అలసత్వంతో వ్యవస్థకే చెడు పేరు వచ్చే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

భూసేకరణ ప్రక్రియ సత్వరమే పూర్తి చేయాలి

-అధికారులకు జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్ ఆదేశం



ఫ్లైఓవర్‌పనులను పరిశీలిస్తున్న కమిషనర్ ఆర్.వికర్ణన్

హైదరాబాద్, ఏప్రిల్ 30,ప్రభాతవార్త: ఆరాంఘర్ ఫ్లైఓవర్ అప్ డౌన్ ర్యాంప్‌ల నిర్మాణానికి కావాల్సిన భూసేకరణ ప్రక్రియ సత్వరమే పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. ఆరాంఘర్ నుండి జూ పార్క్ వరకు చేపట్టిన ఫ్లై ఓవర్, శాస్త్రిపురం ఆర్.ఓ.బి పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్.ఓ.బి రైల్వే పోర్షన్ పెండింగ్ లో ఉందని ప్రాజెక్టు ఈ ఈ శ్రీనివాస్ కమిషనర్ కు వివరించారు. రైల్వే పోర్షన్ ఎన్ని రోజుల్లో పూర్తవుతుందని, రైల్వే పోర్షన్ పూర్తయిన తర్వాత పూర్తి పని ఎన్ని రోజుల్లో పూర్తవుతుందని ప్రాజెక్ట్ అధికారులను అడిగారు. రైల్వే పోర్షన్ పనులు పూర్తయిన తర్వాత 30 నుండి 45 రోజుల్లో ప్రాజెక్ట్ మొత్తం పనులు పూర్తవుతుందని ఇంజనీరింగ్ అధికారులు కమిషనర్‌కు వివరించారు. రైల్వే సిఈ తో సమన్వయం చేసుకుని వీలైనంత తొందరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. అంతకు ముందు కమీషనర్ ప్రపంచ అందాల పోటీల నేపథ్యంలో చార్మినార్‌ను పర్యాటకులు సందర్శించే అవకాశంఉన్న నేపథ్యంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జోనల్ కమీషనర్ ను ఆదేశించారు. కమిషనర్ వెంట చార్మినార్ జోనల్ కమీషనర్ వెంకన్న, ప్రాజెక్టు ఈ ఈ బిఎల్ శ్రీనివాస్, రాజేంద్రనగర్ డిప్యూటీ కమీషనర్ రవి కుమార్,తదితరులు పాల్గొన్నారు.

నేడే కష్టజీవుల పండుగ..

-కార్మికుల హక్కులను కాలరాస్తున్న యాజమాన్యాలు
-కనీస వేతలనాలు అమలు చేయని ప్రభుత్వాలు
-మేడే వేడుకలకు కార్మికులు,కర్షకులు, శ్రామికులు సన్నద్ధం

హైదరాబాద్,ఏప్రిల్ 30,ప్రభాతవార్త: పొట్టకూటి కోసం పలుగు పారలెత్తి చెమటను చిందించిన శ్రమ జీవులకు పండుగ..దోపిడీ దారుల దురాగతాలకు వ్యతికంగా శ్రామికులు పిడికిలి ఎత్తిన రోజు మేడే. హక్కుల కోసం పోరాటాన్ని మరింత శక్తివంత చేసేందుకు కార్మిక వర్గం నినదించే ఈరోజునే. పోరుబాటలో అసువులు బాసిన అమరవీరులకు వసంతపు నివాళులు అర్పించి,ప్రపంచ కార్మికులు సమిష్టితత్వంతో పోరాడి హక్కులు సాధించుకున్న మేడేను ఘనంగా నిర్వహించేదుకు కార్మిక సంఘాలు ఏర్పాటు చేస్తున్నాయి. ఎనిమిది గంటలే పనిచేయించుకోవాలని అమెరికాలోని చికాగో నగరంలో 1886 మే1న జరిగిన కార్మిక వర్గ ప్రదర్శనపై యాజమాన్యాల ప్రోత్బలంతో ప్రభుత్వం పోలీసులతో కాల్పులు జరిపించింది. ఆపోరాటంలో ఎంతో మంది కార్మికులు ప్రాణాలు విడిచారు. ఆప్రాంతమంతా రక్తసిక్తమైంది. ఆరక్తంలో తడిచిన గుడ్డనే ఎర్రజెండాగా కార్మికులు ఎగురవేసారు. ఇది కార్మికులకు అండగా నిలిచి నిటి నుంచి నేటి వరకు పోరాడుతోంది. అప్పటినుంచి ప్రతిఏడాది మే ఒకటిన మేడే దినోత్సవాన్ని కార్మికలోకం నిర్వహిస్తోంది. రాజ్యాంగం,కార్మికులకు ఎన్నోచట్టాలు కల్పించినప్పటికీ వాటిని అమలు చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. కార్మికులు తమ హక్కుల కోసం పోరాడితే నిర్భందాన్ని ప్రయేగిస్తున్నారు.

మొదటి మేడే జరిగిన తీరు..

కార్మికవర్గ కార్యక్రమాలు బాగాపెరిగాయి.వారిచైతన్యం పెరిగింది. ఐరోపా దేశాల్లో పెద్దసంఖ్యలో సమ్మె పోరాటాలు సాగాయి. ఎన్నికలు, పార్లమెంటరీ రంగాల్లో కార్మిక వర్గం ఎన్నోవిజయాలను సాధించింది. ప్యారిస్ మహాసభ ఇచ్చిన పిలుపుతో ఐరోపా అమెరికాలో ఎన్నడూ లేని ఉత్సాహం దారి తీసింది. 1890 మేడే నాడు ఐరోపా అంతటా పారిశ్రామిక నగరాల్లో లక్షలాది మంది కార్మికులతో వీధులు నిండిపోయాయి. జర్మనీ,డెన్మార్క్,ఫ్రాన్‌లోని అనేక నగరాలలో కార్మికులు ఫ్యాక్టరీల్లో సమ్మె చేసి అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ప్రకటించారు. అనేక నగరాల్లో సామూహిక ప్రదర్శనలు సాగాయి. చిన్నదేశాలైన మియన్నాంలో లక్షమంది,బుడాఫెస్ట్‌లో 66వేల మంది, మార్సెల్స్‌లో 50వేలమంది, ప్రాగ్‌లో 30వేల మంది. స్టాక్‌హోం, చికాగో నగరాల్లో పెద్దఎత్తున కార్మికులు పాల్గొన్నారు. స్పెయిన్ బ్రిటన్‌లలో మే4వ తేదీన అంతర్జాతీయ సౌహార్దతను ప్రదర్శించారు. బార్సెలోనాలో లక్షమంది ప్రదర్శన సాగింది. జర్మనీలో మే4న జరిగిన ప్రదర్శనలో ఏంగెల్స్ పాల్గొన్నారు. అయితే మే1వ తేదీన మొదటి మేడే సందర్భంగా ఇటలీలో పోలీసులతో ఘర్షన జరిగింది. ఆతర్వాత సంవ్సరఆలలో ఫ్రాన్స్, ఇటలీ, స్పెయిన్ దేశాలలో ఘర్షణలు సాగాయి. ఉత్తర ఫ్రెంచి నగరమైన ఫోర్మిస్‌లో శాంతియుతంగా సాగే మేడే ప్రదర్శనలపై రైఫిల్ కాల్పులు జరిగాయి. 60మంది స్త్రీ, పురుషులు అక్కడికక్కడే మరణించారు.

ఘనంగా శ్రీ పుష్కర సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం

జనప్రియానగర్‌లోని అభయాంజనేయస్వామివారి దేవాలయాన్ని దర్శించుకున్న జగదీశ్వర్‌గౌడ్

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియనగర్ 1లోని శ్రీ అభయాంజనేయస్వామివారి దేవాలయంలో నిర్వహించిన పుష్కర శ్రీసీతారాముల స్వామివారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. పుష్కర సీతారాముల స్వామివారి కళ్యాణానికి శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్‌గౌడ్ హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో జనప్రియ శ్రీ అభయాంజనేస్వామివారి దేవాలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా పారాయణాలు

హనుమాన్ చాలీసా పారాయణాన్ని నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: విశ్వ హిందు పరిషత్ (విహెచ్‌పి) ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం పద్మా కాలనీ ఆంజనేయస్వామి దేవాలయంలో లోకకళ్యాణార్థం హనుమాన్‌ఛాలీసా పారాయణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నిర్వాహకులు రామలింగేశ్వరరావు నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విహెచ్‌పి ప్రముఖులతో పాటు స్థానికులు పెద్దసంఖ్యలో పాల్గొని హనుమాన్ ఛాలీసా పారాయణం కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం ఆలయం నిర్వాహకులు భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు.

ఉగ్రదాడికి వ్యతిరేకంగా రెడ్‌క్రాస్‌సొసైటీ నిరసన

పహల్గామ్ జరిగిన ఉగ్రదాడికి నిరసన తెలియచేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న రెడ్‌క్రాస్‌సొసైటీ చైర్మన్ మామిడి భీమిరెడ్డి తదితరులు

చిక్కడపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

పహల్గామ్ జరిగిన ఉగ్రదాడికి నిరసన తెలియచేస్తూ ఇండియన్ రెడ్ క్రాస్ హైదరాబాదు బ్రాంచ్ లో మంగళవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్రాంచ్‌హెడ్ చైర్మన్ మామిడి భీమిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యరకమంలో ప్లకార్డులను చేతబూని తీవ్రవాదానాకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తీవ్రవాదులపై పోరుకు భారత ప్రభుత్వం తీశుకునే కార్యక్రమాలకు ఇండియన్ రెడ్ క్రాస్ హైదరాబాదు బ్రాంచ్ అన్నీ విధాల సహకరిస్తుందని భీమిరెడ్డి అన్నారు. కార్యక్రమంలో అని చైర్మన్ మామిడి భీమిరెడ్డి అన్నారు. కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులఉ మాజిద్, సత్యనారాయణ రెడ్డి, రియాజ్, నరసింహారెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.

లింగాయత్‌ల సంప్రదాయ ఉత్సవం బసవ జయంతి

- రాష్ట్ర బసవ కేంద్ర అధ్యక్షుడు నాగ్‌నాథ్

బసవేశ్వరునికి పూజలు నిర్వహిస్తున్న నాగ్‌నాథ్, రాజేష్, శివకుమార్, జ్యోతి, విద్య, రాధిక తదితర లింగాయత్‌లు

నాంపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :

బసవ/ బసవేశ్వర జయంతి దక్షిణ భారతదేశమంతటా ముఖ్యంగా కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉత్సవంగా జరుపుకుంటారని తెలంగాణ రాష్ట్ర బసవ కేంద్ర అధ్యక్షుడు ఎం.నాగ్‌నాథ్ అన్నారు. భవాని జ్యువలరీలో జరిగిన మహాత్మ బసవేశ్వర 892వ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని రాజేష్, శివకుమార్, ధర్మేంద్ర పుజారి, జ్యోతి, విద్య, రాధిక, శ్రీనివాస్, వీరేష్ కామశెట్టి తదితరులతో కలిసి బసవ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా పూజలు నిర్వహించి ప్రసంగించారు. 12వ శతాబ్దపు కవి, తత్వవేత్త, లింగాయత్ సంప్రదాయం వ్యవస్థాపక సాధువు బసవన్న పుట్టిన రోజును సూచిస్తుందన్నారు. బసవేశ్వరుడు సమాజంలో కులవ్యవస్థ, వర్ణవిభేదాలు, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది అని కొనియాడారు. అందరికీ సమాన అవకాశాలు ఉండే సమాజాన్ని విశ్వసించేవాడని తెలిపారు. ఆయన అనుభవ మంటపం అనే అకాడమీని స్థాపించాడని, అది ఇప్పటి మన పార్లమెంటు తరహాలు ఉంటుందని, ఇక్కడ అన్నిరకాల కులాలు, జాతులు తమ సమస్యలు వినిపించేవారని అన్నారు.

రామకృష్ణారావుకు అభినందనలు తెలిపిన యుగంధర్‌గౌడ్

నూతన ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును సత్కరిస్తున్న యుగంధర్‌గౌడ్

సైఫాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా బుధవారం సచివాలయంలో పదవి బాధ్యతుల చేపట్టిన రామకృష్ణారావును బిసి పొలిటికల్ జెఎసి రాష్ట్ర ఛైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యుగంధర్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా సుదీర్ఘ కాలంగా విశేష సేవలు అందించిన రామకృష్ణారావును ప్రభుత్వం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు సిఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రామకృష్ణారావు తనకు ఉన్న అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో మరింతగా ముందుకు తీసుకువెళతారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు బడేసాహెబ్, గాలిగల్ల సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ మహా ప్రస్థానం ప్రపంచ సాహిత్య చరిత్రలనే అత్యుత్తమ చైతన్య మహాకావ్యం

ప్రసంగిస్తున్న శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వవైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్

చిక్కడపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: సామ్యవాద భావనలతో అభ్యుదయ ఆలోచనలతో నిండిన మహా కవి శ్రీ శ్రీ మహా ప్రస్థానం ప్రపంచ సాహిత్య చరిత్రలనే అత్యుత్తమ చైతన్య మహా కావ్యం అని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. సమత మానవత పునాది శ్రీశ్రీ కవిత అని చెప్పారు. బుధవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపర లో భాగంగా మహా కవి శ్రీ శ్రీ జయంతి యాదిలో సంస్మరణ సమావేశం జరిగింది ముఖ్య అతిథిగా ఆచార్య కొలకలూరి ఇనాక్ పాల్గొని మాట్లాడుతూ శ్రీశ్రీ విప్లవ సాహిత్య యుగకర్త అన్నారు. అయన కవిత్వం చదివి సమాజ అసమానతలు పై ఉద్యమించిన వారు కొందరైతే ఎందరో అయన పంథాను అందిపుచ్చుకొని కవితా రచన చేపట్టారని వివరించారు. సినీ పాటల రచయిత గానూ శ్రీశ్రీ అవకాశం వున్న సందర్భాలలో సామ్యవాద భావాలనే పాటలలో నింపారని చెప్పారు. తెలుగు వీర లేవరా అనే పాట ఉత్తమ గీతంగా కేంద్ర ప్రభుత్వ అవార్డ్ పొందడం విశేషం అని చెప్పారు. సభలో గాయకుడు శ్రీధర సుబ్రహ్మణ్యం గాన సభ పాలకవర్గ సభ్యురాలు గుండవరపు గీత పాల్గొన్నారు.

మణికొండ తిరుమలహిల్స్ కాలనీ పార్కు కబ్జాను అడ్డుకున్న స్థానికులు

- పనులు ఆపివేయించిన మున్సిపల్ కమిషనర్

మణికొండ తిరుమలహిల్స్ కాలనీ పార్కులో జేసీబీతో కబ్జాకు యత్నిస్తున్న ప్రైవేటు వ్యక్తులు.

నార్సింగి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : మణికొండ తిరుమల హిల్స్ కాలనీలో ఉన్న పార్కు స్థలంను కొందరు వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. వెంటనే స్థానికులు అడ్డుకొని, మున్సిపల్ కమీషనర్ ప్రదీప్ కుమార్‌కు విషయంను తెలిపారు. కమీషనర్ వెంటనే స్పందించి టిపిఓ సంతోష్‌సింగ్‌తో పార్కులో జరుగుతున్న పనులను వెంటనే ఆపివేయించారు. కమీషనర్ స్పందన పట్ల తిరుమలహిల్స్ కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పుప్పాలగూడ సర్వే నెంబర్ 8,119.లలో 6.వేల గజాల స్థలంలో పార్కు ఉంది. ఈ స్థలంను కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నం చేస్తున్నారు. ఈ వ్యవహారమంతా కోర్టులో కేసు నడుస్తుంది. ఇంతలో బుధవారం కొందరు వచ్చి జేసీబీలతో మట్టి తొలగించే ప్రయత్నం చేశారు. స్థానికులు గమనించి కబ్జాను అడ్డుకున్నారు. ఈ స్థలం కబ్జార్పణం కాకుండా ఉండేందుకు అధికారులు దీని చుట్టూ ఫెన్సింగ్ వేసి, సూచిక బోర్డులు పెట్టాలని కోరుతున్నారు. ఈ విషయంను గత కొంత కాలంగా కోరుతున్నా సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించడం లేదని తిరుమల హిల్స్ కాలనీ వాసులు పేర్కొన్నారు. అధికారులు ఫెన్సింగ్ వేయకుండా, సూచిక బోర్డులు పెట్టకుండ పరోక్షంగా కబ్జాదారులకు సహకరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

అంతర్జాతీయ శ్రామికవర్గ పోరాట దినంగా మేడేను జరుపుకోవాలి

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కార్మిక నేతలు

సైఫాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

139వ అంతర్జాతీయ శ్రామికవర్గ పోరాట దినంగా మేడేను జరుపుకోవాలని తెలంగాణ భవన నిర్మాణ చైతన్య కార్మిక యూనియన్, కార్మిక హక్కుల పోరాట సంఘం కార్మిక లోకానికి పిలుపునిచ్చాయి. జంటనగరాలలోని 16 పారిశ్రామిక వాడల్లో, పరిశ్రమల్లో, బస్తీలు, గ్రామాల్లో గురువారం మేడే ఉత్సవాలను కార్మికులు సమరోత్సాహంతో జరుపుకోవాలని ఆసంఘాలు కోరాయి. ఈ మేరకు బుధవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్మిక సంఘాల నేతలు సురుగ ప్రభాకర్, తుమ్మల ప్రపుల్ రామ్‌రెడ్డి, ఎస్.రవి, నర్సింహ్మా, చంద్రశేఖర్ ప్రసాద్, ఆంజనయులు తదితరులు మేడేకి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కోట్లాది మంది కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం అన్యాయంగా 4 కోడ్‌లుగా మార్చి యాజమాన్యాలకు ప్రయోజనాలు చేకూర్చుతూ కార్మికులకు తీరని ద్రోహం చేస్తున్నాదని ధ్వజమెత్తారు. ఈ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు ఇప్పటి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు ఇళ్ళు నిర్మించి కేటాయించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను బడా పారిశ్రామిక వేత్తలకు, ప్రైవేటు పెట్టుబడి దారులకు కట్టబెట్టరాదని, ఉద్యోగం, ఉపాధి కోసం ఎదురు చూస్తున్న లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

భూత్ స్థాయి నుంచి బిజెపిని బలోపేతం చేయాలి : గణేష్

నార్సింగిలో జరిగిన బిజెపి ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర యువమోర్చా ప్రధాన కార్యదర్శి గణేష్.

నార్సింగి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : రాబోయే కాలమంతా బిజెపిదేనని, భూత్‌స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంపై నాయకులంతా శ్రద్ధ వహించాలని రాష్ట్ర యువమోర్చా ప్రధాన కార్యదర్శి గణేష్ పేర్కొన్నారు. బుధవారం నార్సింగి మున్సిపాలిటీలో బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంను అధ్యక్షులు మెండె నాగేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గణేష్ మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి అధికారంలోకి రావడం తథ్యమన్నారు. అందుకు ఇప్పటి నుంచే బిజెపి నాయకులు, కార్యకర్తలు శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోనే కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి పనులను గడప గడపకు తీసుకెళ్లాలని, రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి ఇబ్బందులను పరిష్కరించేంత వరకు ఉద్యమించాలని సూచించారు. ప్రజల మధ్యనే ఉండే నాయకులను ప్రజలు నమ్ముతారని, నిరంతరం బిజెపి నాయకులు ప్రజల మద్యనే ఉండాలని తెలిపారు. పార్టీ కోసం పని చేసే వారికి పార్టీ తగిన గుర్తింపునిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుద్దాల లక్ష్మీనారాయణ, బిక్షపతి యాదవ్, ఆదిత్యరెడ్డి, శివరాజ్, నర్సింగ్‌రావ్, శేఖరప్ప, కిరణ్, బ్రహ్మచారి, సాయికిరణ్, చెన్నయ్య, కృష్ణ పాల్గొన్నారు.

ఇంట్లో ఉంటున్న వారిని బలవంతంగా బయటకు పంపి ఆక్రమించే యత్నం

-బాధితులకు బాసటగా నిల్చి తిరిగి ఇంట్లోకి పంపిన బేగంపేట పోలీసులు

బేగంపేట ఏప్రిల్ 30,ప్రభాతవార్త

ఇంట్లో ఉంటున్న వారిని బయటకు పంపి తన మనుషులతో ఓ మహిళ అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించిన సంఘటన బేగంపేట పోలీసుస్టేషన్ పరిధిలోని మయూరిమార్గ్‌లో బుధవారం చోటుచేసుకుంది. అయితే బాధితురాలి ఫిర్యాదు మేరకు ఏసీపీ గోపాలకృష్ణ మూర్తి ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించిన వారికి నచ్చజెప్పి ముందు ఇంట్లో నివసిస్తున్న మహిళలకు బాసటగా నిల్చారు. బాధితురాలికి న్యాయం చేసారు. బేగంపేట పోలీసులు. ఇన్స్‌పెక్టర్ బి.ప్రసాదరావు కథనం మేరకు వివరాలిలా మయూరిమార్గ్ లోని ఆర్ కే టవర్స్ 106 ఫ్లాట్‌కు సంబంధించి హరిత,మమత అనే మహిళల మధ్య వివాదం కొనసాగుతుంది. అయితే గత 30 సంవత్సరాలుగా ఈ వివాదం నడుస్తుంది. ఫ్లాట్‌కు కేర్ టేకర్ గా ఉన్న మమత ద్వారా ఇంటిని రేఖ, అన్నపూర్ణ అనే అక్కా చెల్లెళ్లు అద్దెకు తీసుకుని నివాసం ఉంటున్నారు. కాగా బుధవారం హరిత అనే మహిళ రేఖ ,అన్నపూర్ణ అనే అక్కా చెల్లెళ్లను ఖాళీ చేయించేందుకు వారింటికి వెళ్లి బలవంతంగా వారిని బయటకు పంపి తాళం వేసారు. దీంతో రేఖ బేగంపేట పోలీసులను ఆశ్రయించింది. తాము మమత అనే కేర్ టేకర్ ద్వారా ఇల్లు అద్దెకు తీసుకున్నామని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని హరితతో మాట్లాడారు. అధికారిక పత్రాలేమైనా ఉంటే న్యాయస్థానం ద్వారా సమస్యను న్యాయపరంగా పరిష్కరించుకోవాలని, అద్దెకున్న వారిని బలవంతంగా ఖాళీ చేయించడం సరికాదని సర్దిచెప్పారు. హరితకు సంబంధించిన న్యాయవాదితో కూడా పోలీసులు మాట్లాడారు. బాధితురాలు రేఖ తిరిగి ఫ్లాట్‌లో ఉండేలా వారికి సర్ధి చెప్పి వివాదాన్ని పరిష్కరించారు.

నేటి నుంచి అంగన్‌వాడీ టీచర్లకు మే నెలంతా వేసవి సెలవులు

సైఫాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు మే నెలంతా వేసవి సెలవులు ప్రకటించిన రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, కమిషనర్ క్రాంతివెస్లీకు తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నండూరి కరుణకుమారి ధన్యవాదాలు తెలిపారు. తమ అసోసియేషన్, ఇతర సంఘాలతో కలిసి బుధవారం కమిషనర్ కార్యాలయంలో జరిగిన చర్చల్లో వేసవి కారణంగా టీచర్లకు, పిల్లలు, తల్లులు అంగన్‌వాడీ కేంద్రాలకు రావాలంటే కష్టతరంగా ఉందని, సెలవులు ప్రకటించాలని చేసిన విజ్ఞప్తి మేరకు నెల రోజలపాటు సెలవులు ప్రకటించారని ఆమె తెలిపారు. అలాగే మిలిగిన అంగన్‌వాడీ టీచర్ల, ఆయాల సమస్యలను కూడా పరిష్కారించాలని ఆమె కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు.

సికింద్రాబాద్ ఆర్మిప్రాంతంలో తాడ్‌బండ్ నుండి బాపుజానగర్ పోయే రోడ్డు ప్రక్కన పెద్ద గొయిపడిన దృశ్యం

కాంట్రాక్ట్ అధ్యాపకులు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలం : చైర్మన్ ప్రొ.బాలకృష్ణారెడ్డి

ఆందోళన నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు

తార్నాక, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలలోని కాంట్రాక్టు అధ్యాపకులు గత 24 రోజులుగా వివిధ రూపాలలో ఆందోళన చేస్తూ గత 12 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తూ ఉన్నారు. నిన్న, మొన్న ప్రభుత్వంలోని పెద్దలు అధికారులతో జరిగిన సంప్రదింపులు, సీఎంను కలిసిన, ప్రభుత్వ సలహా దారుడు కేశవరావు, ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి సూచన మేరకు ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి దీక్ష శిబిరానికి బుధవారం వచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మీ డిమాండ్లను సానుకూలంగా పరిశీలిస్తోందని త్వరలోనే మీ సమస్య పరిష్కరించబడుతుందని వారికి హామినిచ్చారు. దీంతో ఉద్యమాన్ని, నిరవధిక సమ్మెను తాత్కాలికంగా ఆపివేస్తున్నట్టు, కాంట్రాక్టు అధ్యాపకుల జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటి కమిటీ తెలియజేసింది. తమ నిరవధిక సమ్మె కాలంలో తమ కష్టాలను తమ డిమాండ్లను అర్థం చేసుకొని సహకరించిన రాష్ట్ర ప్రభుత్వంలోని పెద్దలకు, అధికారులకు, యూనివర్సిటీలలోని అధికారులకు, పెద్దలకు, కృతజ్ఞతలన్నారు. ఈ రోజు కార్యక్రమంలో డాక్టర్ ధర్మతేజ, డాక్టర్ సీమర్ల విజేందర్ రెడ్డి, డాక్టర్ పరుశరామ్, డాక్టర్ ఉపేందర్, డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ తాళపల్లి వెంకటేష్, డాక్టర్ ఓ. కృష్ణయ్య, డాక్టర్ చెన్న గౌడ్, డాక్టర్ రేష్మా రెడ్డి, డాక్టర్ కవిత, డాక్టర్ వినీతపాండే, డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ వెంకటేష్, డా.తిరుపతి, పాల్గొన్నారు.

జనాభా లెక్కల్లో కులగణన చేపట్టడం చారిత్రాత్మకం

-రాష్ట్ర బిసి కమిషన్ మాజీ ఛైర్మన్ డా. కృష్ణమోహన్‌రావు

నాంపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : కేంద్రప్రభుత్వం వచ్చే జనాభా లెక్కల్లో కులగణనను చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ మాజీ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు హర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంఆ 75కోట్లకుపైగా ఉన్న బిసి వర్గాల చిరకాల కోరికను కేంద్రం గౌరవించినట్లు, ఈ నేపథ్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. 2011లో జరిగిన సామాజిక ఆర్థిక కులగణాంక సర్వే గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధిశాఖల ఆధ్వర్యంలో చేపట్టినప్పటికీ ఆ గణాంకాలు పూర్తిగా ప్రజలందరికీ అందుబాటులోకి రాలేదన్నారు. ఈసారి స్వతంత్ర భారతదేశంలో మొట్టమొదటిసారి కేంద్రప్రభుత్వం అధికారికంగా జనాభా లెక్కల విభాగం ద్వారా కులగణనను నిర్వహించబోతోందని వకుళాభరణం వివరించారు. కేంద్రప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో గణాంకాలు అందుబాటులోకి వచ్చేనాటికి నిరంతర పర్యవేక్షణ, లక్ష్యమైన నడత, బిసిలకు ప్రత్యేక సంక్షేమ పథకాల రూపకల్పన, అవసరమైన నిధుల కేటాయింపు, కార్యాచరణ ప్రణాళిక అమలులో ముందడుగుకు మార్గం సుస్పష్టం అవుతుందని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఈ అంశాల న్నింటికి సమగ్ర సమన్వయంగా పనిచేసేలా కేంద్రం ప్రత్యేకంగా ఒక ఓబిసి మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని కృష్ణమోహన్‌రావు కోరారు.

పరశురాముని జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



పరశురాముని ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

జగద్గిరిగుట్ట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

126 జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్టపై గల పరశురాముడి దేవాలయంలో బుధవారం నిర్వహించిన పరశురాముడి జయంతి వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై పరశురామ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరశురాముడి కృపా కటాక్షలతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న కమిటీ హాల్‌కు ఎమ్మెల్యే, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు శశిధర్ ముదిరాజ్, మెట్ల శ్రీను, బండ మహేందర్, జయకృష్ణ, ముంతాజ్, గుబ్బల లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు రాం గోపాల్ సింగ్, సునీల్ సింగ్, సౌరభ్ సింగ్, రాజేష్ సింగ్, ముకేశ్ సింగ్, మోహన్ సింగ్, ఐపి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక ఎమ్మెల్యే పూజలు

అక్షయ తృతీయ పండుగను పురస్కరించుకొని 126 జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవి హిల్స్‌లోని సమయపురం మారెమ్మ మహాలక్ష్మి దేవాలయంలో బుధవారం నిర్వహించిన 18వ వార్షికోత్సవ ప్రత్యేక పూజలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు శశిధర్ ముదిరాజ్, మెట్ల శ్రీను, బండ మహేందర్, జయకృష్ణ, ముంతాజ్, గుబ్బల లక్ష్మీనారాయణ, వెంకటేష్, ప్రభాకర్, నాగరాజు, త్రివేణి, ఆలయ ధర్మకర్త బి.రామకృష్ణ, చందు, రవి, తిరుమల్ రెడ్డి, శివ్ రాజ్, రవి చారి, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికకు మోక్ష రథం వాహనం అందజేత

కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ అగర్వాల్ సేవా సమితి అధ్యక్షులు సత్య ప్రకాష్ తాహెల్,శివనారాయణ ఫౌండేషన్ ప్రతినిధులు

చార్మినార్,ఏప్రిల్ 30 ప్రభాతవార్త :

పాతబస్తీ పురానాపూల్ శ్మశాన వాటిక అభివృద్ధి కోసం అన్ని విధాల కృషి చేస్తున్నానని శ్రీ అగర్వాల్ సేవా సమితి అధ్యక్షులు సత్య ప్రకాష్ తాహెల్ అన్నారు. అబిడ్స్‌కు చెందిన శివనారాయణ ఫౌండేషన్ తరుపున సంస్థ ప్రతి నిధులు బుధవారం మోక్ష రథంను ఉచితంగా శ్రీ అగర్వాల్ సేవా సమితి ఆధ్వర్యంలో నడుస్తున్న పురానాపూల్ శ్మశాన వాటికకు మోక్ష రథాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సత్యప్రకాష్ మాట్లాడుతూ నగరంలోని సుదూర ప్రాంతాల నుంచి మృత దేహాలను పురానాపూల్ శ్మశాన వాటికకు తీసుకు రావటానికి మోక్ష రథం వాహనం ఎంతగానో ఉపయోగ పడుతుందని,పురానాపూల్ శ్మశాన వాటికకు మోక్ష రథాన్ని అందజేసి నందుకు ఆయన శివనారాయణ ఫౌండేషన్ ప్రతినిధులను అభినందించారు. శ్రీ అగర్వాల్ సేవా సమితి సలహాదారులు శశి కాంత్ అగర్వాల్ మాట్లాడుతూ వర్షాకాలంలో మూసీనది నుంచి నీరు శ్మశాన వాటికలోకి వస్తున్నందున త్వరలో ఆ పాత గొడుగులను ఎత్తు చేసి పునరుద్ధరించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివనారాయణ ఫౌండేషన్ చైర్మన్ కమల్ కిశోర్ అగర్వాల్,అధ్యక్షులు తుషార్ అగర్వాల్,శ్రీ అగర్వాల్ సేవా సమితి అధ్యక్షులు సత్యప్రకాష్ తాహెల్,ప్రతినిధులు శశికాంత్ అగర్వాల్,భజరంగ్ లాల్ భాల్ వాలే,అజయ్ అగర్వాల్,టి.సునీల్ అగర్వాల్,ఆశిష్ అగర్వాల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించిన నేతలు

మెరుగైన వైద్యానికి ఎల్ఓసీ అందజేత

మెరుగైన వైద్యానికి రూ.2లక్షల ఎల్ఓసీని అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

అడ్డగుట్ట,ఏప్రిల్ 30 ప్రభాతవార్త: ఆర్థిక ఇబ్బందులతో మెరుగైన వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్న ఇరువురికి మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వారికి మెరుగైన వైద్యం కోసం మంజూరైన రూ.2లక్షల ఎల్ఓసీ పత్రాలను తలసాని చేతుల మీదుగా బుధవారం మారేడ్‌పల్లిలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బన్సీ స్లాలాపేట్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ప్రేమ్ కుమార్, అబ్బాస్,శివలు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి : లింగాని ప్రసన్న

మెరుగైన వైద్యానికి ఎల్ఓసీ పత్రాన్ని అందజేస్తున్న కార్పోరేటర్ లింగాని ప్రసన్న

అడ్డగుట్ట,ఏప్రిల్ 30 ప్రభాతవార్త:
పేద ప్రజలకు మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ముఖ్య మంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని అడ్డగుట్ట డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. అడ్డగుట్ట ప్రాంతానికి చెందిన యాదగిరి కుమారుడు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. సికింద్రా బాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ సహకారంతో మెరుగైనవైద్యం కోసం మంజూరైన రూ.3.50 లక్షల ఎల్ఓసీ పత్రాన్ని లింగాని చేతుల మీదు గా అందజేశారు.

బిక్షాటన చేస్తున్న వారిని పునరావాస కేంద్రానికి తరలింపు

సికింద్రాబాద్ సంగీత్ చౌరస్తాలో బిక్షాటన చేస్తున్న వారిని రీహాబిలేషన్ కేంద్రానికి తరలిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

కంటోన్మెంట్,ఏప్రిల్ 30 ప్రభాతవార్త:
సికింద్రాబాద్ సంగీత్ చౌరస్తాలో బిక్షాటన చేస్తున్న పలువురికి గోపాల పురం ఏసిపి వెంకట్‌రాములు కౌన్సిలింగ్ జరిపి వారిని బేగంపేట్ రీహాబిలేషన్ సెంటర్‌కు తరలించారు. గత కొన్ని నెలల నుంచి ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద బిక్షాటన చేస్తున్న వారికి కౌన్సిలింగ్ చేసినప్పటికి వారిలో మార్పు రాకపోవడంతో అడిషనల్ డిసిపి వేణుగోపాల్ రెడ్డి,ట్రాఫిక్ ఏసిపి శంకర్‌రాజ్‌లు ఆదేశాల మేరకు వారిని రీహాబిలేషన్ సెంటర్‌కు తరలించినట్లు సిఐ వెంకట్‌రాములు, ఎస్ఐ.సతీష్‌లు తెలిపారు.

చదువుతోపాటు క్రీడల పట్ల దృష్టి సారించాలి : సతీష్ రావు

మెమొంటోళ్లు అందజేస్తున్న సతీష్ రావు

కెపిహెచ్బి కాలనీ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:
విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల దృష్టి సారించాలని ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పేర్కొన్నారు. డబ్ల్యూపీసీ స్టేట్ ఓపెన్ చాంపియన్షిప్ పవర్ లిఫ్టింగ్ కాంపిటీషన్‌లో విజయం సాధించిన విద్యార్థులకు సతీష్ రావు మెమొంటోళ్లు అందజేశారు. ఆల్విన్ కాలని డివిజన్ షంషీగూడ ఇంద్రహిల్స్‌కు చెందిన స్నేహ విద్యా సంస్థలు, స్నేహ జిమ్ చైర్మెన్ రాజు, డబ్ల్యూపీసీ చైర్మెన్ రేఖ ఆధ్వర్యంలో శాలువా కప్పి విద్యార్థుల ను సన్మానించారు. ఇందులో ప్రధానంగా 82 కేజీల కేటగిరిలో అభి బన్సారీ, 160 కేజీల డెడ్ లిఫ్ట్, 80 కేజీల బెంచ్ ప్రెష్, 67 కేజీల కేటగిరిలో రోహన్, 95 కేజీల డేట్ లిఫ్ట్, 150 కేజీలు విభాగంలో మొదటి బహుమతి సాధించారు. అలాగే 68 కేజీల కేటగిరిలో రవికుమార్, బెంచ్ ప్రెష్ 110 డెడ్ లిఫ్ట్, 180 కేజీలు విభాగంలో మొదటి బహుమతి, 50 కేజీల డెడ్ లిఫ్ట్ 95 కేజీల బెంచ్ ప్రెస్ 42.5 కేజీలు భాగంలో అఖిల్, స్నేహ జిమ్ నుంచి 85 కేజీల విభాగంలో డెడ్ లిఫ్ట్ రాజు మొదటి బహుమతి సాధించారు.

అంబేద్కర్ ఆశయ సాధన కోసం మేధావులు, విద్యావేత్తలు కృషి ప్రశంసనీయం : రాజేశ్వరరావు

విద్యావంతులను సన్మానించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

కెపిహెచ్బి కాలనీ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా బుధవారం మేధావులను విద్యావంతులను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సత్కరించారు. ముందుగా కూకట్పల్లిలోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ పట్ల బీజేపీ నిబద్ధతను వ్యక్తపరుస్తూ సమసమాజ స్థాపన కోసం అణగారిన వర్గాల ప్రజలను చైతన్య పరుస్తూ సత్యాన్ని ఆవిష్కరిస్తూ సమాజంలోని రుగ్మతులను ఎదుర్కొంటూ అంబేద్కర్ ఆశయ సాధనకై కృషి చేస్తున్న మేధావులను విద్యావంతులను అభినందించారు. ఈ సందర్భంగా లాడే జయహరి (డీన్ఆర్‌డి కేజీ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ), కొమ్ము సత్తయ్య (వ్యాపారవేత్త), పోతరాజు హేమలత (మహిళా సమైక్య అధ్యక్షురాలు), సింగురి శిల్పా (న్యాయవాది), బి. శరత్ (న్యాయవాది) లను మర్యాదపూర్వకంగా కలిసి వారిని అభినందించి ఘనంగా సన్మానించారు. అనంతరం దయార్‌గుడాలో జరిగే నిరంతర నిత్యమాల కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జ్ఞాన జ్యోతినీ వెలిగించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అనంత నాగరాజు, జిల్లా నాయకులు జక్కుల వినయ్, డివిజన్ నాయకులు కట్ట శంకర్ రెడ్డి, చెగురి మహేష్, ఈరంటి సాయి కుమార్, సంతోష్ గుప్తా, రమణ రెడ్డి, దుర్గేశ్వర్ రావు, శేఖర్, రామ కృష్ణ చారి, అంబేద్కర్ సంఘం సభ్యులు, బస్తీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రానికి వీధి,భిక్షాటన దారుల తరలింపు

-నార్త్‌జోన్ ట్రాఫిక్ ఎసిపి శంకరరాజు

బేగంపేట ఏప్రిల్ 30,ప్రభాతవార్త
వీధి,భిక్షాటన దారులను బేగంపేట పునరావాస కేంద్రానికి తరలించే ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి.శంకరరాజు అన్నారు.నార్త్‌జోన్ ట్రాఫిక్ పోలీసులు,లాఅండ్ ఆర్డర్ పోలీసులు, జీహెచ్ ఎంసీ,గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు మరియూ రాంజీ దీపక్ ఎన్జీవో సహకారం తో ప్రధాన ట్రాఫిక్ జంక్షన్ల వద్ద వీధి భిక్షాటన దారుల ను రక్షించేందుకు ఒక ప్రత్యేక డ్రైవ్ ను ప్రారంభిం చామన్నారు.ఈ ప్రయత్నంలో భాగంగా బాధాకర పరిస్థితుల్లో జీవిస్తున్న వ్యక్తులకు పునరావాసం కల్పించి వారి సంక్షేమాన్ని కాపాడటం,అలాగే ట్రాఫిక్ క్రమబద్ధీ కరణకు సహాయ పడటమే లక్ష్యంగా ఈ డ్రైవ్ కొనసాగు తుందన్నారు.బుధవారం సంగీత్ జంక్షన్,వైఎంసీఏ జంక్షన్,సీటీఓ జంక్షన్,లతో పాటు నార్త్‌జోన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఈ డ్రైవ్ చేపట్టామన్నారు.ఈ కార్యక్ర మంలో నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకరరాజు తో పాటు

వీధి భిక్షాటన దారులతో మాట్లాడుతున్న నార్త్‌జోన్ ట్రాఫిక్ ఎసిపి శంకరరాజు.

ఇన్స్పెక్టర్ వెంకట రాములు,ఎస్సై శివరాజ్ ,ఆనంద్ కుమార్,జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ యూసిడి డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్ నీరజ,కమ్యూనిటీ ఆఫీసరన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 26మంది వీధి భిక్షాటన దారులును రక్షించి బేగంపేట లోని పునరావాస కేంద్రానికి తరలించారు.

కమర్షియల్ ఏరియాల్లోనూ కార్మికులే చెత్తసేకరించేలా చూడండి

-జిహెచ్ఎంసి కమిషనర్‌కు స్వచ్ఛ ఆటోకార్మికుల జెఎసి వినతి

హైదరాబాద్, ఏప్రిల్ 30,ప్రభాతవార్త:
కాలనీలతో పాటు కమర్షియల్ ఏరియాల్లోనూ స్వచ్ఛ ఆటో కార్మికులే చెత్త సేకరించేలా చూడాలని జిహెచ్ఎం సి కమిషనర్‌ను స్వచ్ఛ ఆటో కార్మిక సంఘాల జేఏసీ విజ్ఞప్తి చేసింది. ఈమేరకు బుధవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయానికి సుమారు 200లకుపైగా కార్మి కులు చేరుకుని కమిషనర్‌కు తమ గోడును వెల్లబుచ్చా రు. ఈసందర్భంగా జేఏసీ చైర్మన్ సూరన్న మాట్లాడు తూ స్వచ్ఛ ఆటో కార్మికులను రాంకీ సంస్థ పలు రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్లో గత 30 సంవత్స రాల నుంచి ఇంటింటి చెత్త సేకరణ చేసే కార్మికులే.. వ్యాపార సంస్థల నుంచి చెత్త సేకరిస్తున్నారని అయితే ఇటీవల రాంకీ సంస్థ కార్మికులు చెత్త సేకరిస్తుంటే అడ్డు పడుతుందని ఆరోపించారు. ప్రతి ఒక్క స్వచ్ఛ కార్మి కుడు రాంకీ సంస్థకు వచ్చి కమర్షియల్ ఏరియాలలో, హాస్పిటల్స్, హోటళ్ళలో చెత్త సేకరణ చేసేందుకు జీతాలు అందజేస్తామని, నేరుగా వ్యాపార సంస్థల నుం

కమిషనర్ ఆర్.వి కర్ణన్‌తో జేఏసీ ప్రతినిధులు సూరన్న, గోపి, రామాంజనేయులు తదితరులు

చి చెత్త సేకరణకు డబ్బులు వసూలు చేయరాదని హె చ్చరిస్తున్నారని వాపోతున్నారు. కావున నిరుపేద కు టుంబాల కార్మికులను దృష్టిలో ఉంచుకుని కమర్షియల్ ఏరియాల్లోనూ కార్మికులే చెత్తసేకరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయ కులు రాంపల్లి సూరన్న, ఎత్తిరి గోపి, బి.రామాంజ నేయులు, చిన్న నరసింహ రంగనాయకులు, తిరుమ లేష్, చెక్కరాజు, గుడుల్కాపూర్ యాదగిరి, దేవా, మధు తదితరులు పేర్కొన్నారు.

భగవద్గీత సత్సంగ్ ఆధ్వర్యంలో మజ్జిగ,పండ్లు పంపిణీ

సంజీవరెడ్డి నగర్,ఏప్రిల్ 30 ప్రభాతవార్త: భగవద్గీత సత్సంగ్ ఆధ్వర్యంలో శ్రీదేవి మిత్ర బృందంతో బుధవా రం బల్కంపేట ఎల్లమ్మ దగ్గర భక్తులకు ఉచితంగా మజ్జిగ, వెజిటేబుల్ బిర్యాని, అరటిపండ్లు వెయ్యి మంది కి పైగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ క్రిష్ణ, అలయ చైర్మన్ సాయిబాబా గౌడ్,మాజీ పాలక మండలి సభ్యులు ముచ్చెర్ల అంజనేయులుకు భగవద్గీత సత్సంగ్ వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో భారతి, లక్ష్మి, రుక్మిణి, సువర్ణ, దేవి, గీత, సుందరి, మాణిక్యమ్మ, చంద్రకళ, కోటేశ్వరరావు, విజయలక్ష్మి, గాయాత్రి,హర్షిత, వర్షత్, కుషాంత్, పూర్ణ పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలి

సమావేశంలో రాజ్యాంగాన్ని కాపాడుకుంటామంటూ ప్రమాణం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు.

మెహిదీపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :
భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగిం చాలని కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లాకు కో ఆర్డినేటర్ సొజన్య గౌడ్ పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభు త్వం రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతుందని ఆరో పించారు. కాంగ్రెస్ పార్టీ కార్వాన్ డివిజన్ అధ్యక్షులు జగన్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం జై బాపు.. జై భీమ్.. జై సమిధాన్ కార్యక్రమాన్ని కార్వాన్ డివిజన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సొజన్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ ఉస్మాన్ బిన్ అల్ హజ్రీ హాజరై మాట్లాడా రు... కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం హయాంలో భార త రాజ్యాంగానికి రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బా ధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు..జై భీమ్.. జై సమిదాన్ కార్యక్రమాన్ని ప్రతి డివిజన్ లో నిర్వ హించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రె స్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షులు నాగా రం వేణు గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్, చంటి బాబు, ఆకుల చంద్రశేఖర్, మామిడి మాధవి, బిజ్జ దుర్గా ప్రసాద్,సంతోష్ గౌడ్, లక్ష్మణ్ వనిత, లక్ష్మీ పాల్గొన్నారు.

తులసీ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజీనామా

తులసీ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా సామకొండల్ రెడ్డి రాజీనామా పత్రాన్ని పెద్దలకు అందజేస్తున్న దృశ్యం.

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :
అల్లాపూర్ డివిజన్ పరిధిలోని తులసీనగర్ సంక్షేమ సంఘం విస్తృత సాయి సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో తులసీ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షు డి సామ కొండల్‌రెడ్డి అధ్యక్షుడి పదవి కాలం ముగియ డంతో రాజీనామా పత్రాన్ని కాలనీ పెద్దలకు అందజేశా రు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తులసీ నగర్ ప్రజలు మూడు సార్లు తనని అధ్యక్షుడిగా ఎన్ను కున్నారని తాను ప్రజలకు సేవలు అందించడం జరిగిం దని తెలిపారు. అదేవిధంగా తులసీనగర్ దేవాలయం అభివృద్ధికి రూ.10లక్షల ఫండ్ ఏర్పాటు చేయడం జరిగిందని సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని సీసిరోడ్డు నిర్మాణం వీధి దీపాలు అంగన్‌వాడి సెంటరు, భూగ ర్భ డ్రైనేజి పైప్‌లైన్‌ల ఏర్పాటు తదితర వంటివి ఏర్పా టు చేశామన్నారు. స్థానిక శాసన సభ్యులు మాదవరం కృష్ణారావు, కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్, అదికారులు సహకారంతో ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందన్నా రు. ఈకార్యక్రమంలో సాంబయ్య గౌడ్, బంగారు, సురేష్, శ్రీనువాస్, సూర్యచంద్ర, శేఖరచారి, సత్య మ్మ, కిషన్‌సింగ్, విజయ్, అంకిత్ సింగ్, మోహన్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

జిహెచ్ఎంసి కమిషనర్‌ను కలిసిన మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ నేతలు

హైదరాబాద్, ఏప్రిల్ 30,ప్రభాతవార్త:
జీహెచ్ఎంసీకి కొత్త కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించి న ఎన్డీయూసి గుర్తింపు పొందిన మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ నేతలు కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిల్ షరీఫ్ జీహెచ్ ఎంసీ కార్మికులు, ఉద్యోగుల సమస్యలను వివరించి, పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జీహెచ్ఎంసీ పర్మినెంట్ ఉద్యో గులకు అమలు చేస్తున్న హెల్త్ ఇన్సూరెన్స్ లిమిట్ ను రూ. 15 లక్షలకు పెంచాలని కోరారు. జీహెచ్ఎంసీలో వందల సంఖ్యలో ఉన్నతాలుగో తరగతి ఉద్యోగులకు చాలా కాలంగా పదోన్నతులు పెండింగ్ లో ఉన్నా యని, వెంటనే వారి పదోన్నతులకు మోక్షం కల్పించా లని కోరారు. కమిషనర్ ను కలిసిన వారిలో ఆదిల్ తో పాటు మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ జరనల్ సెక్రటరీ ఏవీఎస్ గాంధీ, వైస్ ప్రెసిడెంట్ మోజెస్, ఉమెన్ కమిటీ చైర్ పర్సన్ ఎల్. మెర్సీ, జో న్ స్థాయి నాయకులు వై. యాదగిరి, రాజు ఉన్నారు.

కార్వాన్ యాదవ సంఘం స్థలం జోలికొస్తే ఖబడ్దార్ : అశోక్ కుమార్ యాదవ్

మెహిదీపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :
కార్వాన్ యాదవ సంఘం స్థలం జోలికొస్తే ఖబర్దార్ అంటూ కార్వాన్ యాదవ సంఘం అధ్యక్షులు బోడి అశోక్ కుమార్ యాదవ్ హెచ్చరించారు. గుడిమల్కాపూర్ డివిజన్ శ్రీకృష్ణ భవన్ వెనక ఉన్నటువంటి కార్వాన్ యాదవ సంఘానికి చెందిన స్థలాన్ని కొందరు భూకబ్జాదారులు కబ్జా చేసేందుకు కుట్రలు చేస్తున్నారని, వారు ఎన్ని కుట్రలు చేసినా తాము తిప్పికొడతామన్నారు. స్థలం కబ్జా విషయంపై మంగళవారం ఆసిఫ్ నగర్ మండల రెవెన్యూ అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం బోడి అశోక్ కుమార్ యాదవ్ మాట్లా డుతూ... గుడిమల్కాపూర్ శ్రీకృష్ణ భవన్ వెనుక ఉన్నటువం టి స్థలం గత 30 సంవత్సరాల క్రితం కార్వాన్ యాదవ సంఘానికి కేటాయించడం జరిగిందన్నారు. ఈ స్థలానికి ప్రహరీ గోడ నిర్మించి కాపాడుకుంటూ వస్తున్నామన్నారు. ఈ స్థలంపై కన్నేసిన కొందరు భూ కబ్జాదారులు నకిలీ పత్రాలు సృష్టించి స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నించడమే గాక స్థలంపై దొంగ కరెంటు మీటర్ కోసం ప్రయత్నించినప్పటికీ తాము అడ్డుకున్నామని గుర్తు చేశారు. కార్వాన్ యాదవ సంఘం స్థలం జోలికొస్తే ఖబడ్దార్ బోడి అశోక్ కుమార్ యాదవ్. రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తున్న మోడీ అశోక్ కుమార్ యాదవ్. కార్వాన్ యాదవ సంఘం స్థలం జోలికొస్తే ఖబర్దార్ అంటూ కార్వాన్ యాదవ సంఘం అధ్య క్షులు బోడి అశోక్ కుమార్ యాదవ్ హెచ్చరించారు. గుడి మల్కాపూర్ డివిజన్ శ్రీకృష్ణ భవన్ వెనక ఉన్నటువంటి

రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తున్న మోడీ అశోక్ కుమార్ యాదవ్.

కార్వాన్ యాదవ సంఘానికి చెందిన స్థలాన్ని కొందరు భూకబ్జాదారులు కబ్జా చేసేందుకు కుట్రలు చేస్తున్నారని, వారు ఎన్ని కుట్రలు చేసినా తాము తిప్పికొడతామన్నారు. స్థలం కబ్జా విషయంపై మంగళవారం ఆసిఫ్ నగర్ మండల రెవెన్యూ అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం బోడి అశోక్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ... గుడిమల్కాపూర్ శ్రీకృష్ణ భవన్ వెనుక ఉన్నటువంటి స్థలం గత 30 సంవత్సరాల క్రితం కార్వాన్ యాదవ సంఘానికి కేటాయించడం జరిగిందన్నారు. ఈ స్థలానికి ప్రహరీ గోడ నిర్మించి కాపాడు కుంటూ వస్తున్నామన్నారు. ఈ స్థలంపై కన్నేసిన కొందరు భూ కబ్జాదారులు నకిలీ పత్రాలు సృష్టించి స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నించడమే గాక స్థలంపై దొంగ కరెంటు మీటర్ కోసం ప్రయత్నించినప్పటికీ తాము అడ్డుకున్నామని గుర్తు చేశారు.

అదృశ్యమైన బాలికను తల్లిదండ్రులకు అప్పగించిన సనత్ నగర్ పోలీసులు

అదృశ్యమైన బాలికను తల్లిదండ్రులకు అప్పగించిన దృశ్యం

సంజీవరెడ్డి నగర్,ఏప్రిల్ 30 ప్రభాతవార్త:
సనత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాస్‌లు తెలిపి న వివరాల ప్రకారం సనత్ నగర్ పోలీ స్‌స్టేషన్ పరిధిలోని మోతీ నగర్ ఫుట్‌పా త్‌పై ఉంటున్న నారాయణ పేట్, దామెరగి డ్డకు చెందిన అంజమ్మ, లక్ష్మయ్య అనే దంపతుల చెందిన 7 సంవత్సరాల మతిస్థి మితం లేని బాలిక అదృశ్యం కాగా బుధవా రం సనత్ నగర్ పోలీసులు వెతికి పట్టుకొని బాలిక తల్లిదండ్రులకు అప్పగిచినట్లు సనత్ నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్లు నర్సింహ్మ, అబ్ధూల్ హహీమ్, పాల్గొన్నారు.

వినయ్ కపూర్‌కు ఘనంగా సన్మానం

వినయ్‌కపూర్‌ను సన్మానిస్తున్న మహేష్ కులకర్ణి, కృష్ణ, పవన్, రసూల్ తదితరులు

హైదరాబాద్,ఏప్రిల్ 30,ప్రభాతవార్త:
జిహెచ్ఎంసీ జాయింట్ కమిషనర్ (లీగల్)గా పనిచేసి పదవీవిరణ పొందిన వినయ్ కపూర్‌ను బుధవారం ఘనంగా సన్మానించా రు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జరిగిన వీడుకోలు సభలో పలువురు ఉద్యోగులు ఆయన సేవలను కొనియాడారు. అనంతరం రెవెన్యూ జాయింట్ కమిషనర్ మహేశ్ కులకర్ణి అలాగే బీఎంఎస్ గుర్తింపు పొందిన భాగ్యనగర్ మున్సిపల్ జీహెచ్ఎం సీ ఎంప్లాయీస్ యూనియన్ జనరల్ సెక్ర టరీ టి. కృష్ణ, యూనియన్ నేతలు పవన్, రసూల్, నరేందర్ యాదవ్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి వినయ్‌కపూర్‌ను సన్మానించారు.

ముషీరాబాద్ చౌరస్తాలో మహాత్మ బసవేశ్వర జయంతి వేడుకలలో పాల్గొన్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: KUSHAIGUDA
O.S.No. 381 OF 2025

BETWEEN:
1. K. SURYA KUMARI, W/o. Late K.S. Ashok Vardhan, R/o. H.No. 1-4-180/187, Sri Saibaba Officers Colony, Near Saibaba Temple, Sainikpuri, Tirumalgiri, Hyderabad.
2. KONDABOYINA AJAY KUMAR, S/o. Late K.S. Ashok Vardhan, R/o. H.No. 1-4-180/187, Sri Saibaba Officers Colony, Near Saibaba Temple, Sainikpuri, Tirumalgiri, Hyderabad.
3. KONDABOYINA ARCHANA, D/o. Late K.S. Ashok Vardhan, W/o. Golla Ramakrishna, R/o. 16-2-145/8/2, Palton, New Malakpet, Amberpet, Hyderabad. ...PLAINTIFFS

AND

1. THE TAHSILDAR KAPRA MANDAL, Sai Priya Colony, Kapra, Medchal-Malkajgiri District Telangana - 500062.
2. All concerned. ... DEFENDANTS

To,
ALL CONCERNED

Whereas the above Plaintiffs 1. K. SURYA KUMARI, W/o. Late K.S. Ashok Vardhan, 2. KONDABOYINA AJAY KUMAR, S/o. Late K.S. Ashok Vardhan, and 3. KONDABOYINA ARCHANA, D/o. Late K.S. Ashok Vardhan has instituted a suit for Declaration of Legal Heirs to declare them as legal heirs of Late K.S. Ashok Vardhan, and the suit is posted to 19.06.2025 at 10:30 A.M for your appearance and objections/claims if any, if no objections are received on the said date, the matter will be decided on merits.

(BY ORDER OF THE COURT)
M/S P. ABHILASH TEJASWI K. NAGALAKSHMI
ASSOCIATES & ADVOCATES
O/o. H.No. 1-7-1022/31/A, Hannagar, Ramnagar, Hyderabad - 500020
Ph: 8886889688

IN THE COURT OF THE HON'BLE X ADDDITIONAL DISTRICT AND SESSION JUDGE, RANGA REDDY DISTRICT AT L.B. NAGAR
O.S. No. 658 of 2024

Between:
Sri Chandrakanth Singh ...Plaintiff
AND
Mr. Srikanth Sharma & another ...Defendants

To
D1. Mr. Srikanth Sharma, S/o. Sri Rajender Sharma, Age about 33 years, Occ: Business, R/o. Flat No.402, #14-2-189, Shainath Gunj, Chudi Bazar, Nampally, Hyderabad.

NOTICE/SUMMONS

Please take notice that the above Plaintiff has filed Suit for Declaration against you and another on the file of Hon'ble X Addl District and Sessions Judge, R.R. District at LB Nagar wide O.S.No.658 of 2024 in respect of the suit schedule property. All that House Property bearing Municipal No.40-107 (PTIN NO.1177025250), on Plot No.107, in Survey Nos. 117 (as per Sale Deed), 117/6 (as per Patta Pass Book), & 117/A, admeasuring 167 Sq.yards equivalent to 139.63 Sq.metres, having Plinth area of 1008 Sq.Feet., with R.C.C. Roof, with Ground Floor, Situated at: BADANGPET VILLAGE, Balapur Revenue Mandal, Under Badangpet Municipal Corporation, Ranga Reddy District, and Bounded By: North: Plot No.106, South: Plot No.108, East: 25' feet wide road, West:Plot No.114. The above matter stands posted on 02.05.2025 at 10:30 A.M. for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard in your absence.

Hence, this notice by order of the Hon'ble Court.

(ASHUTOSH B. JOSHI)
Advocate

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, HYDERABAD (SOUTH) AT ERRAGADDA
ABR.CF.No: 363 OF 2024

BETWEEN:-
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, SANTHOSH NAGAR BRANCH, represented by its Foreman/Branch Manager. ...Disputant
and
Mr. V. Dinesh & Others ...OPPONENTS

1. Mr. Videm Dinesh S/o V. Rushikesh, DOB: 30/10/1994, W/AS: Site Engineer, Emp.Code: VRG113, Vamsiram Group, Flat No.202, Jyothi Srinivasam, Plot No. 1109-A, Road No.55, Opp: Peddamma Temple, Jubilee Hills, Hyderabad-500033., R/o. H.No.16-11-511/D/77, Plot No.77, 1st Floor, Shalivahana Nagar, Road No.3, NR Hanuman Temple, Moosarambagh, Dilsukhnagar, Hyderabad-500060. Mob.No. 7013936521. Phn. No.9346236789.
2. Mr. Videm Rushikesh S/o Late V. Kailasam, DOB: 05/03/1965, Occ: Partner, M/s. Mahalakshmi Medical Agencies, 2-3-720/A/5, Ashoka Function Palace, Govind Nagar, Amberpet, Hyderabad-500013., R/o. H.No.16-11-511/D/77, Plot No.77 1st Floor, Shalivahana Nagar, Road No.3, NR Hanuman Temple, Moosarambagh, Dilsukhnagar, Hyderabad-500060. Mob.No. 9700110033, Pho.No. 9346236789.
3. Mr. Gortipamula Srikanth S/o G. Venkatesh, DOB: 19/07/1987, W/AS: Technical Lead-QA, Emp.Code: 13207, Value Labs, Building H-02, Phoenix Infocity, Beside Dell Cyber Gateway, Madhapur, Hitech City, Hyderabad-500081., R/o. H.No.1-1-416/D, Flat No.301, 3rd Floor, Aamani Apartment, Gandhi Nagar, Secunderabad-500080. Mob.No.8179234680.
4. Mr. Govind Murali S/o Late G. Sathaiah, DOB: 14/11/

అగ్ని ప్రమాద బాధితులకు న్యాయం చేస్తాం

గుడిసె వాసులతో మాట్లాడుతున్న ఆర్డీఓ.

హయత్ నగర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: అబ్దుల్లాపూర్ మెట్ మండలం రావినారాయణరెడ్డి కాలనీ పేస్3 లో ఇటీవల అగ్ని ప్రమాదానికి గురైన గుడిసెలను బుధవారం ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్ తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. అగ్ని ప్రమాదంలో తాము సర్వం కోల్పోయామని.. తమ సర్టిఫికెట్స్ కూడా కాలిపోయాయని గుడిసె వాసులు ఆర్డీఓ కు వివరించారు. అగ్ని ప్రమాదంలో 200 గుడిసెలు కాలిపోయాయని.అగ్ని ప్రమాద వివరాలను ప్రభుత్వం ద్రుష్టికి తీసుకొని వెళ్ళి బాధిత కుటుంబాలకు తగు న్యాయం చేస్తామని ఆర్డీఓ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్ర చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి.. ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ అజ్మీర హరి సింగ్ నాయక్, నాయకులు దాసరి ప్రసాద్, పొన్నాల యాదగిరి, సైదులు, వట్టి నవనీత పాల్గొన్నారు.

ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరానికి విశేష స్పందన

నేరెడ్ మెట్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : ఆలిండియా లీనస్ ఆర్గనైజేషన్ 4వ చార్టర్ వార్షికోత్సవం సందర్భంగా, హైదరాబాద్ లీనస్ డిస్ట్రిక్ సభ్యులు బుధవారం వినాయక నగర్ లోని కమ్యూనిటీ హాల్లో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరం ఎంఎన్ జె క్యాన్సర్ హాస్పిటల్ వైద్యుల సహకారంతో లీనస్ డిస్ట్రిక్స్ మరియు సయోధ్య ఎన్జీవో సంయుక్తంగా ఏర్పాటు చేశారు. శిబిరంలో వినాయక్ నగర్ కు చెందిన అనేక మంది నివాసితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో క్యాన్సర్ పట్ల అవగాహన పెంచడం, వ్యాధిని ముందుగానే నిర్ధారించి అవసరమైన వారికి తదుపరి వైద్య సలహాలు మరియు సహాయం అందించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా 2వ వైస్ ప్రెసిడెంట్ లీనస్ మీరా సురేష్, ఫాస్ట్ డిస్ట్రిక్ ప్రెసిడెంట్ శ్యామల, డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ నీలిమ, కేబినెట్ సెక్రటరీ లీనస్ ధీరజ్ రాణి, జాయింట్ సెక్రటరీ ఎన్జీవో లీనస్ కృష్ణవేణి, సయోధ్య ఎన్జీవో ఫ్యామిలీ కౌన్సిలర్లు కె. స్వప్న, సిహెచ్. సుమబాల, సయోధ్య సిబ్బంది మరియు ఎంఎన్ జె హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు

బసవేశ్వర విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, తదితరులు.

వనస్థలిపురం. ఏప్రిల్,30.ప్రభాతవార్త : వనస్థలిపురంలోని రైతు బజార్ సమీపంలో గల మహాత్మా బసవేశ్వర స్వామి 892 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎల్.బి. నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈ వేడుకలకు హాజరై బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దీపావళి శ్రవణ్ కుమార్ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు లగ్గోని శ్రీధర్ గౌడ్,కొలిశెట్టి సంజయ్ కుమార్,బసవేశ్వర స్వామి కమిటీ సభ్యులు ప్రభాకర్, చంద్రప్ప, దీపావళి ప్రభాకర్,దీపావళి శ్రీకాంత్,సతీష్ కుమార్, మల్లి కార్జున్,బాలు మహేంద్ర,మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

ఉగ్రదాడిని ఖండించిన సీనియర్ సిటీజన్స్

వనస్థలిపురం. ఏప్రిల్.30.ప్రభాతవార్త. బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ లోని విజయపురి కాలనీ ఫేస్1. సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోషియేషన్ సభ్యులు కశ్మీర్ లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి ని తీవ్రంగా ఖండించారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం ప్రకటిస్తూ, 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.వి.కె.సుబ్రహ్మణ్యం, విజయ సారధి, మాణిక్యప్రభు,వి. వి.ప్రసాద్,లక్ష్మణరావు, జి.వి.రమణయ్య ఏం.ఏ. బేగ్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్‌లు ఎంతో ఉపయోగం

ఇంద్రప్రస్త కాలనీలో ఓపెన్ జిమ్ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సుజాత నాయక్.

వనస్థలిపురం. ఏప్రిల్.30.ప్రభాతవార్త. ఆరోగ్యంగా ఉండటానికి ఓపెన్ జిమ్‌లు ఎంతో ఉపయోగపడతాయని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు హస్తినాపురం డివిజన్ పరిధిలోని ఇంద్రపస్త కాలనీ ఫేస్ 1లో ఇటీవల మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేసిన ఓపెన్ జిమ్ పనులను కార్పొరేటర్ సుజాత నాయక్ బుధవారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేయడం వల్ల ప్రతినిత్యం ఉదయం సాయంకాలం వేళలో యువకులు, వృద్ధులు ప్రజలు ఓపెన్ జిమ్ లు ఎంతో ఉపయోగపడతాయన్నారు అనంతరం ఉద్యానవనంను పరిశీలించారు కాలనీలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత డివిజన్లో కోట్లాది రూపాయలు మంజూరు చేయించి పనులను ముమ్మరంగా చేపట్టినట్లు తెలిపారు డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ఏకైక లక్ష్యం అన్నారు ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు వేదరి యోగేశ్వర్ రెడ్డి మల్లారెడ్డి నాగభూషణం రామ్ రెడ్డి గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు

సమగ్రమైన క్రీడా పాలసీలు వచ్చేందుకు కృషి చేస్తా

-తెలంగాణ బ్యాట్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుల్లెల గోపీచంద్

నేరెడ్ మెట్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో సమగ్రమైన బ్యాడ్మింటన్ క్రీడా పాలసీలు వచ్చేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, భారత బ్యాట్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ అన్నారు. గచ్చిబౌలిలోని పుల్లెల గోపీచంద్ అకాడమీలో బ్యాట్ ఏర్పాటు చేసిన వార్షిక సాధారణ సమావేశానికి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వై ఉపేందర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో ఉపాధ్యక్షులు చాముండేశ్వరి నాథ్, జి వెంకటేశ్వర్ రావు, పి రమేష్ రెడ్డిలు. సంయుక్త కార్యదర్శులు ఎల్ రవికుమార్, మనోజ్ కుమార్, యువిఎన్ బాబు (ఈవెంట్స్ అండ్ ప్రోటోకాల్), కోశాధికారి వంశిధర్, మెంబర్లు పిసిఎస్ రావు, రామ్మోహన్, రంగారావు, ఏఎన్ సూరి, రంగారెడ్డి జిల్లా బ్యాట్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, పి సుధాకర్, నాగమణిలతో పాటు రాష్ట్రంలోని 19 జిల్లాల నుంచి బ్యాట్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శిలు హాజరయ్యారు. అనంతరం పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో బ్యాట్మింటన్ క్రీడలు అభివృద్ధి చేసేందుకు అవసరమైన కార్యక్రమాలు రూపొందిస్తున్నామని అందులో భాగంగానే నేడు తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వెబ్ సైట్ ను ప్రారంభించినట్లు చెప్పారు. అనంతరం బ్యాట్ సలహాదారునిగా కే. లక్ష్మణ్, బ్యాట్ మీడియా కోఆర్డినేటర్ గా వెంకటరమణారెడ్డిని నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి హర్ష, పెద్దపల్లి వైస్ ప్రెసిడెంట్ రమణారెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఎండి గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో బ్రిలియంట్ విద్యాసంస్థల విద్యార్థులు ప్రభంజనం

-చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి

మలక్ పేట,ఏప్రిల్ 30, ప్రభాతవార్త: పదవ తరగతి పరీక్ష ఫలితాలలో బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ విద్యాసంస్థల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని విద్యాసంస్థల చైర్మన్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ రోజు విడుదలైన ఎస్ఎస్సి ఫలితాలలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బ్రిలియంట్ విద్యాసంస్థల నుండి 100 ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా బ్రిలియంట్ గ్రూపు అధినేత, కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో కలిసి దిల్ షుక్ నగర్ లోని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ వద్ద బాణా సంచాలను కాల్చి, ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియాజేసి పుష్ప గుచ్చాలతో సత్కరించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బ్రిలియంట్ విద్యా సంస్థలలో 1607 మంది విద్యార్థులు ళీళీది పరీక్షలలో పాల్గొనగా 100 ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అదేవిధంగా 587 లతో 582 మంది విద్యార్థులు, 580 మార్కులతో 680 మంది విద్యార్థులు, 550 కి పైగా మార్కులతో 850 మంది విద్యార్థులు, 500 మార్కులకు పైగా 77 మంది విద్యార్థులు ,500 మార్కుల లోపు విద్యార్థులు సాధించారని వివరించారు. అత్యుత్తమ ఉపాధ్యాయ బృందంతో, ఆధునాతన పద్ధతిలో విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధిస్తున్నామని తెలియజేశారు. విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతో పాటు అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో విద్యా సంస్థల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించి ప్రసంగిస్తున్న బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి

బాలాపూర్ సాయినగర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

సరూర్‌నగర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని సాయినగర్ ఫేస్-2 కాలనీలో బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభమైంది. కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు క్యారగారి శ్రీధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పూజలు చేసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి, సీనియర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే యెల్మేటి అమరేందర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు, నాదర్‌గుల్ మాజీ సర్పంచ్ మర్రి హన్మంత్‌రెడ్డి, నియోజకవర్గ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలునాయక్, పార్టీ నాయకులు బాల్‌నింగని జంగయ్య, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, సూర్ణగంటి విజయ్‌కుమార్, సుభాన్ యాదవ్, మహేశ్వరం నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సమత, అమృతానాయుడులతో పాటు భాను ప్రసాద్, మనోహర్, ఎర్ర సురేందర్, ఎర్ర దర్శన్, మదారి భాస్కర్, మాదరి శ్రీనివాస్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మహేశ్వరం నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి: చిత్రంలో యెల్మేటి అమరేందర్‌రెడ్డి తదితరులు

పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు సత్కారం

నేరెడ్ మెట్, కమిషనరేట్, ఏప్రిల్ 30,ప్రభాతవార్త : రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ బుధవారం పదవీ విరమణ పొందిన సిఏఆర్ అంబర్ పేట రిజర్వ్ ఇన్స్పెక్టర్ యండి. గౌస్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై సాదిక్ అలీ, వాలంటరీ పదవి విరమణ పొందుతున్న ఉప్పల్ ట్రాఫిక్ ఎస్ఐ మనోహర్ రావు, ఎల్ బి నగర్ ఎస్సై జంగయ్య, కుషాయిగూడ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఖాజా జహీర్ఉద్దీన్ లకు సీపీ సుధీర్ బాబు, ఐపీఎస్ రాచకొండ కార్యాలయంలో సన్మానం చేసారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎంతో కాలం పాటు పోలీసుశాఖలో సమర్థవంతంగా, క్రమశిక్షణతో పనిచేసి తమ సేవలు అందించినందుకు అభినందించారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్ మరియు ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పదవీ విరమణ పొందే అధికారులు మరియు సిబ్బంది సంక్షేమం కోసం తాను ఏర్పాటు చేసిన పెన్షన్ డెస్క్ ద్వారా త్వరగా పెన్షన్ మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి అడ్మిన్ శ్రీమతి ఇందిర , అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివ కుమార్, ఏ సి పి స్పెషల్ బ్రాంచ్ రవీందర్ రెడ్డి, సి ఏ ఓ అకౌంట్స్ సుగుణ, సి ఏ ఓ అడ్మిన్ పుష్పరాజ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సి హెచ్. భద్రా రెడ్డి, కృష్ణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి : హరినాథ్ రెడ్డి

బోడుప్పల్ ,ఏప్రిల్ 30 ప్రభాతవార్త ; బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 7 వ డివిజన్ లో జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ ఆంజనేయ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు . కాంగ్రెస్ పార్టీ ఏడో డివిజన్ ఇంచార్జ్ ఫకీర్ హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు , మహిళలు , యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నివాదాలు చేశారు . ఫకీర్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ ... పాకిస్తాన్ కు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని , ఉగ్రవాదులను ఏరిపారేసి భారత్ దేశాన్ని రక్షించుకోవాల్సిన సమయం వచ్చిందని ఉగ్రవాదులు ప్రత్యేకించి మతాన్ని ప్రశ్నించి మరీ చంపడం హేయమైనా చర్యని హిందువులపై చేసిన దాడిగా పరిగణించి తీవ్రంగా ఖండించారు . ప్రపంచ దేశాలు భారత్ కు మద్దతు పలకడం శుభ పరిమాణం అని , ఉగ్రవాదాన్ని సపోర్ట్ చేస్తున్న దేశాలను తగిన బుద్ధి చెప్పవలసిన సమయం ఆసన్నమైందని అన్నారు . ఈ కార్యక్రమంలో ఆంజనేయ కాలనీ జనరల్ సెక్రెటరీ విశ్వప్రసాద్ , ట్రెజరర్ శివప్రసాద్ , జాయింట్ సెక్రటరీ యూసఫ్ ,మాజీ ప్రెసిడెంట్ కిషోర్ రెడ్డి ,మాజీ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ ,రాజ్ కుమార్ కాలనీ వాసులు సత్యనారాయణ , గురువారెడ్డి , శంకర్ ,గజేంద్ర మోహన్ , ఉదయ్ , సురేష్ ,వెంకట్ రెడ్డి , రాము , రాజ్యలక్ష్మి , ఊర్మిల తదితరులు పాల్గొన్నారు .

న్యూ నందిహిల్స్‌లో బిటి రోడ్లు

-హర్షం వ్యక్తం చేసిన కాలనీవాసులు

సబితా ఇంద్రారెడ్డి చొరవతో నిర్మాణమైన రోడ్లను పరిశీలించి హర్షం వ్యక్తం చేస్తున్న న్యూ నందిహిల్స్ సంక్షేమ సంఘం నాయకులు, కాలనీవాసులు

సరూర్‌నగర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని న్యూ నందిహిల్స్ కాలనీలో బిటి రోడ్ల నిర్మాణం పట్ల స్థానిక కాలనీ సంఘాలు, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యూ నందిహిల్స్ రోడ్ నెంబర్ 1, రోడ్ నెంబర్ 2 లో నిర్మించిన నూతన బిటి రోడ్లను పరిశీలించిన న్యూ నందిహిల్స్ ఫేస్-1 అధ్యక్షుడు అర్థం శ్రీనివాస్ గుప్త, అసోసియేషన్ సభ్యులు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి అదే విధంగా స్థానిక మాజీ కార్పొరేటర్ పెండ్యాల శివపార్వతి నర్సింహకు కృతజ్ఞతలు తెలిపారు. రూ.70 లక్షల హెచ్ఎండిఎ నిధులను మంజూరు చేయించి బిటి రోడ్లను నిర్మించినందుకు సబితారెడ్డికి అదే విధంగా రోడ్ల నిర్మాణానికి కృషి చేసిన కార్పొరేటర్ శివపార్వతికి వారు కాలనీల ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యరక్రమంలో జగన్మోహన్‌రావు, దుర్గయ్య, బాలరాజ్, శేఖర్, శ్రీనివాసచారి, నాగేశ్ యాదవ్, వెంకటేశ్, వెంకటాద్రి యాదవ్, మురహరి, రామ్మూర్తి, వీరభద్రరావు, కన్నా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భక్తుల కోలాహలం మధ్య శ్రీవారి వాహన సేవలు

శ్రీవారి వల్లకీసేవలో పాల్గొన్న దేవాలయం కమిటీ సభ్యులు

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: ఆర్కెపురం డివిజన్ వాసవికాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో 29వ(ఏకోనత్రింషత్) ఇష్టిసహిత బ్రహ్మోత్సవములలో భాగంగా మూడవ రోజు బుధవారం రోజున నృసింహ ఇష్టి, సూర్యప్రభవాహనసేవ, గజవాహనసేవ, చంద్రప్రభ వాహనసేవ, ఎదురుకోలు వందలాది మంది భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవాలయం మాడవీధుల్లో శ్రీవారి వాహన సేవలను తిలకించడానికి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. దేవాలయం ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహాచార్యులు ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవాల సందర్భంగా ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో దేవాలయం ఫౌండర్ చైర్మన్ గౌరిశెట్టి చంద్రశేఖర్‌గుప్తా, చైర్మన్ సోమ సురేష్, ప్రధానకార్యదర్శి గంప జగన్, కోశాధికారి అయిత అంజయ్య, కమిటీ సబ్యులు దాచేపల్లి శ్రీనివాసు, గౌరిశెట్టి అరుణ్ కుమార్, చిలుక ఉపేందర్‌రెడ్డి, ఉమాపతిరావు, సుదర్శన్, గ్రంథి రమేష్, మాలే శ్రీనివాస్, సత్యనారాయణ, మాలే శ్రవణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో డ్రైనేజీ సమస్య పరిష్కారం

పనులను పరిశీలిస్తున్న అరవిందశర్మ

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి సహకారంతో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం లభిస్తుందని మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ తెలిపారు. డివిజన్లోని హరిపురి కాలనీ రోడ్ 1లో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని కాలనీ అసోసియేషన్ సబ్యులు గత ఎన్నికల సమయంలో సబితాఇంద్రారెడ్డి దృష్టికి తీసుకురాగా, ఆమె అధికారులతో మాట్లాడి రూ.20లక్షల నిధులు మంజూరు చేయించారని తెలిపారు. పనుల టెండర్ అనంతరం మంగళవారం పనులు ప్రారంభమయ్యాయన్నారు. డ్రైనేజీ పని పూర్తి ఐతే మురుగునీరు ఇబ్బందులు తొలగిపోతాయని అందుకు సహకరించిన ఎమ్మెల్యేకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొడుగు శ్రీనివాస్, శ్యాంగుప్తా, కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ది శ్రీనివాస్‌గుప్త, జనరల్ సెక్రటరీ నోముల మురళి, కృష్ణమూర్తి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, యాదగిరి, వంశీ, అనిలకుమార్, యాదగిరిరెడ్డి, సుంకర రవి, రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదాన్ని పూర్తిగా అణిచివేయాలి : పొల్కం

కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్న ఆనంద్‌గౌడ్, పోల్కం ప్రశాంత్ ముదిరాజ్

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పూర్తిగా అణచివేయాలని ఎల్బీనగర్ నియోజకవర్గం బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, కన్వీనర్ పోల్కం ప్రశాంత్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ ఉగ్రవాదుల దాడిలో మరణించిన హిందువుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ దిల్ సుఖ్‌నగర్ బస్‌డిపో నుండి చైతన్యపురి శివాజీ విగ్రహం వరకు పోల్కం ప్రశాంత్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమహేశ్వర్‌రెడ్డి, ఓబిసి మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ ప్రసన్న, రాష్ట్ర అధికార ప్రతినిధులు కూతురు మురళి, జిల్లా అధికార ప్రతినిధి సుమన్‌గౌడ్, రాంపురం శ్రీనివాస్, కాటా సురేష్‌కిరణ్, గడ్డిఅన్నారం బిజెపి అధ్యక్షులు జయప్రకాష్, మంచి రాజేష్‌కుమార్, సందీప్, శరత్, భాను ప్రసాద్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గొర్రెల కాపరులకు గన్ లైసెన్స్‌లు ఇవ్వాలని డిసిపికి వినతి



రాచకొండ డిసిపి వినతి పత్రం అందజేస్తున్న కురుమ సంఘం నేతలు గొరిగె మల్లేష్, రేవు కృష్ణయ్య తదితరులు

ఉప్పల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : హయత్‌నగర్‌లోని కొహెడలో రాచూరి శ్రీశైలంకు చెందిన గొర్రెల మందపై పది మంది దొంగలు దాడి చేయడం హేయమైన చర్యని, ప్రభుత్వం గొర్రెల కాపరలకు రక్షణ కల్పించాలని పలువురు కురుమ సంఘం నేతలు రాచకొండ డిసిపిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం కార్యదర్శి గొరిగె మల్లేష్, ఉప్పల్ జోన్ అధ్యక్షుడు రేవు కృష్ణయ్య, జోన్ కార్యదర్శి చౌదరిపల్లి పర్వతాలు, ఉప్పల్ సంఘం అధ్యక్షుడు చిందం వెంకటేష్ తదితరులు ఎల్‌బినగర్ డిసిపిని కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కర్నాటక రాష్ట్రంలో గొర్రెల కాపరులకు ప్రభుత్వం గన్ లైసెన్స్ ఇచ్చిందని, తెలంగాణలో కూడా ఇదే విధంగా అమలు చేయాలని సూచించారు. గొర్రెల మంద వద్ద కాపలా కోసం వెళ్లిన కానిస్టేబుల్ నవీన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

తెలంగాణలో టిడిపి జెండా ఎగురవేస్తాం : అశోక్‌గౌడ్

ఉప్పల్‌లో టిడిపి సీనియర్ నేత బక్కిని నర్సింహులు, అశోక్‌గౌడ్ సమక్షంలో పార్టీలో చేరుతున్న కె.గిరిబాబు తదితరులు

ఉప్పల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : తెలంగాణలో టిడిపి జెండా ఎగురవేస్తామని టిడిపి మల్కాజిగిరి పార్లమెంట్ కన్వీనర్ కందికంటి అశోక్‌కుమార్‌